




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 61 | ది. 5-6-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 61 | Date : 5-6-2026 | Friday | Pages : 8 | Rs.1/- |


## చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే సమావేశం...

### హాజరైన పవన్ కల్యాణ్, మాధవ్

- ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశం
- హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- రెండేళ్ల కూటమి ప్రభుత్వ విజయాలపై వేడుకలకు సన్నాహాలు
- కార్యక్రమాల కార్యాచరణపై నేతల మధ్య కీలక చర్చ



**అమరావతి,జూన్ 4 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలపై భాగస్వామ్య పక్షాల నేతలు దృష్టి సారించారు. గురువారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో కీలక నేతలు సమావేశమై దీనిపై చర్చించారు. ఈ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో సాధించిన విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలనే దానిపై నేతలు ప్రధానంగా చర్చించారు. వేడుకల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణ, భవిష్యత్ ప్రణాళికలపై సుదీర్ఘంగా సమాలోచనలు జరిపారు. ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించేలా కార్యక్రమాలు ఉండాలని ఈ సమావేశంలో అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు. భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయంతో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నేతలు నిర్ణయించినట్టు సమాచారం.

# 'అమరావతి ఐ' సహా కీలక ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం

- లండన్ ఐ తరహాలో అమరావతిలో 'అమరావతి ఐ' నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
- గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 125 రోజులకు పెంచుతూ కీలక నిర్ణయం
- రాష్ట్రానికి కొత్త విమానయాన పాలసీ, పర్యాటకాన్ని పెంచేలా బీచ్ షాక్‌ల ఏర్పాటు
- అగ్రిగోల్డ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కోర్టుకు సిబ్బంది నియామకం, సబ్ కమిటీ ఏర్పాటు
- పోలవరం ఎడమ కాలువకు సవరించిన అంచనాలు, పలు పారిశ్రామిక ప్రాజెక్టులకు భూకేటాయింపులు



**అమరావతి,జూన్ 4 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేసే పలు చారిత్రాత్మక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చే 'అమరావతి ఐ' ప్రాజెక్టు నుంచి గ్రామీణ పేదల బతుకులకు భరోసా ఇచ్చే కొత్త ఉపాధి హామీ పథకం వరకు దాదాపు 35కు పైగా కీలక అంశాలపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించి ఆమోదముద్ర వేసింది. సమావేశం అనంతరం సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు కేబినెట్ నిర్ణయాలను సమగ్రంగా వివరించారు.


**అమరావతికి ఐకానిక్‌గా 'అమరావతి ఐ'..** లండన్, దుబాయ్ నగరాల్లోని ఐకానిక్ నిర్మానాల తరహాలో, కృష్ణా నది ఒడ్డున ఆరు ఎకరాల విస్తీర్ణంలో 'అమరావతి ఐ' నిర్మాణానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (DBFOT) పద్ధతిలో 30 ఏళ్ల లీజు ప్రాతిపదికన ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. దీని కోసం టెండర్లు ఆహ్వానించేందుకు మంత్రివర్గం అనుమతి ఇచ్చింది. ఈ ప్రాజెక్టు ద్వారా అమరావతి, కృష్ణా నది అందా లను పర్యాటకులు వీక్షించేందుకు వీలు కలుగుతుందని, ఇది ప్రపంచ పర్యాటక పటంలో అమరావతికి ప్రత్యేక స్థానం కల్పిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

**రాజధాని నిర్మాణ పనులకు ఊతం..** అమరావతిలో నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా కేబినెట్ పలు నిర్ణయాలు తీసుకుంది. హైకోర్టు భవనం బాహ్య సుందరీకరణ పనుల కోసం రూ. 547 కోట్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. అదేవిధంగా, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు, ప్రిన్సిపల్ సెక్రటరీల నివాస భవనాల్లో హోమ్ ఆటోమేషన్, ఇతర ఆధునిక సౌకర్యాల కల్పన కోసం రూ. 94.90 కోట్ల పనులకు ఆమోదం తెలిపింది. రాజధానిలో అంతర్జాతీయ స్థాయి కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం కోసం ఏపీఐఐసీకి ఎనిమిది ఎకరాల భూమి కేటాయింపును నిర్ధారించారు. రానున్న 9-10 నెలల్లో దీని నిర్మాణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**గ్రామీణ ఉపాధికి 125 రోజుల గ్యారెంటీ..** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్' (VBG-RAMAJI) పథకాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. జూలై 1, 2026 నుంచి ఈ పథకం అమలులోకి వస్తుంది. దీని

## రేపు విశాఖలో సీఎం చంద్రబాబు పర్యటన

- సీఫుడ్ ఎక్స్ పోర్ట్స్ ఎగుమతులపై సదస్సుకు హాజరు
- విశాఖ ఎకనమిక్ రీజియన్‌పై అధికారులతో సమీక్ష
- ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖలో సైకిల్ పై ప్రయాణించనున్న సీఎం



**అమరావతి, జూన్ 4 (వార్తాప్రభ) :** సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతులపై విశాఖలో నిర్వహించే జాతీయ సదస్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరు కానున్నారు. ఈ మే-రకు సీఎం విశాఖ నగరంలో శుక్రవారం పర్యటించనున్నారు. అమరావతిలోని క్యాంపు కార్యాలయం నుంచి ఉదయం 8.30 గంటలకు ముఖ్యమంత్రి విశాఖకు బయల్దేరనున్నారు. 10.00 గంటలకు విశాఖలోని ఏయూ ఇంజనీరింగ్ కాలేజి గ్రౌండ్స్ కు చేరుకుని ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నెట్ జీరో కార్యక్రమంలో భాగంగా ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం వద్ద మొక్కను నాటుతారు. అనంతరం సైకిల్ పై ప్రయాణించి బీచ్ రోడ్ లోని నోవోటెల్ హోటల్ లో జరుగనున్న నేషనల్ సీఫుడ్ ఎక్స్ పోర్ట్స్ వర్క్ షాప్ కు సీఎం హాజరవుతారు. ఈ సదస్సుకు కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, చిరాగ్ పాశ్వాన్,

- 7లో

## భారత్ - రష్యాల నడుమ అనిర్వచనీయమైన అనుబంధం

- భారత అభివృద్ధి యాత్రలో కీలకదశల వద్ద తోడుగా రష్యా
- 2030 నాటికి రూ100 బిలియన్ల ద్వైపాక్షిక వాణిజ్యం ఇరుదేశాల లక్ష్యం
- అంతరిక్షంలో మన సుదీర్ఘ అనుబంధం కొత్త శిఖరాలను చేరుతోంది
- పెట్టుబడిదారులుగా కాకుండా భాగస్వాములుగా మా రాష్ట్రానికి రండి
- ఎస్ పీఐఈఎఫ్ బిజినెస్ ఫోరం సదస్సులో మంత్రి లోకేష్ ప్రసంగం



**సెయింట్ పీటర్స్ బర్గ్ (రష్యా),జూన్ 4 (వార్తాప్రభ) :** భారత్ - రష్యా నడుమ ఒక అనిర్వచనీయమైన అనుబంధం ఉంది. ప్రపంచంలో ఇది చిరస్థాయిగా నిలబడిన స్నేహం. ఇది వ్యాపార ఒప్పందాలు, దౌత్య నిఘంటువులను మించినది. ప్రపంచం అనిశ్చితిలో ఉన్నప్పుడు కూడా ధృడంగా నిలబడిన బంధమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సెయింట్ పీటర్స్ బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరం వేదికగా జరిగిన రష్యా-ఇండియా బిజినెస్ ఫోరం సదస్సులో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ ప్రసంగించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... భారతదేశ అభివృద్ధి యాత్రలో కీలక దశల వద్ద రష్యా భారత్ కు తోడుగా నిలిచింది. భిలాయ్ స్టీల్ ప్లాంట్, కూడంకుళం అణువిద్యుత్ కేంద్రం, గగన్యాన్, బ్రహ్మోస్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల్లో రష్యా భారతదేశానికి అండగా నిలచింది. ఈ పునాది రాత్రికి రాత్రి నిర్మించడం సాధ్యమయ్యేదికాదు. దానిని కాపాడుకుంటూ మరింత బలంగా ఇరుదేశాలు ముందుకు సాగాలి. నేను ఈ ఫోరమ్‌లో మీ ముందుకొచ్చి మాట్లాడుతున్నందుకు గొప్ప గౌరవం ఉంది. నేను ఇక్కడకు రావడానికి కారకులైన భారత ప్రజలు, ప్రధాని నరేంద్ర మోడీజీకి ధన్యవాదాలు చెబుతూ వారి తరపున మీకు శుభాకాంక్షలు తెలియజేస్తు న్నాను. నేను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాను. ఇది భారతదేశంలోని వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక కేంద్రాల్లో ఒకటి, ప్రస్తుతం మా జీడీపీ సుమారు 215 బిలియన్ డాలర్లు కాగా, 2047నాటికి 2.5 ట్రిలియన్

- 8లో

# యువత చేతుల్లోనే రేపటి భారత్!

- విద్య, నైపుణ్యాలు పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలి
- ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి
- సోషల్ మీడియాను దుర్వినియోగం చేయొద్దు
- గిరిజనుల సాధికారత లక్ష్యంగా కమిషన్ అడుగులు
- జాతీయ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ అంతర్ సింగ్ ఆర్యా

**విజయవాడ, జూన్ 4 (వార్తాప్రభ) :** యువతే దేశ భవిష్యత్తుకు పునాది అని.. నేటి యువత నైపుణ్యాలను పెంపొందించుకుని, ఉన్నతంగా ఎదిగి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని జాతీయ ఎస్టీ కమిషన్ (ఎన్‌సీఎస్‌టీ) ఛైర్మన్ అంతర్ సింగ్ ఆర్యా అన్నారు. జాతీయ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ అంతర్ సింగ్ ఆర్యా.. కమిషన్ సభ్యులు నిరుపమ్ చక్మా, జాటోతు హుస్సేన్, సెక్రటరీ ప్రశాంత్ కుమార్ సింగ్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంఎం నాయక్, డైరెక్టర్ ఎస్.భార్గవి, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో కలిసి కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత కలెక్టరేట్ ప్రాంగణంలో ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ తమ తల్లి పేరిట ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం నేషనల్ సికెల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్ కార్యక్రమం అమలుతీరుకు సంబంధించిన ప్రదర్శనను పరిశీలించారు. ప్రధానంగా జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో మిషన్ అమలు తీరుతెన్నులను వైద్యారోగ్య శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గిరిజన సాధికారతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాల వివరాలను పరిశీలించారు. 17 శాఖల సమన్వయంతో అమలవుతున్న 25 కార్యాచరణలపై అధికారులు కమిషన్‌కు వివరించారు. కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గిరిజన యువతతో జరిగిన యువ సంవాద్ కార్యక్రమం సందర్భంగా అంతర్ సింగ్ ఆర్యా మాట్లాడుతూ గిరిజనుల హక్కుల పరిరక్షణ, సమగ్ర అభివృద్ధి జాతీయ ఎస్టీ కమిషన్ లక్ష్యమని.. ఈ లక్ష్యాల సాధనకు కమిషన్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు వెల్లడించారు. గౌరవ ప్రధానమంత్రి దిశానిర్దేశానికి ఆకాంక్షలకు అనుగుణంగా అమలవుతున్న ఏక్ పేడ్ మా కే నామ్, నేషనల్ సికెల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్, యువ సంవాద్ కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. యువత సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా





ఉండాలని.. సైబర్ నేరాలు, దుష్ప్రచారాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. మన్ కీ బాత్, పరీక్షాపే చర్చ వంటి కార్యక్రమాల విశిష్టతను అర్థం చేసుకుంటూ ముందడుగు వేయాలన్నారు. గౌరవ ప్రధాని ప్రజలకు చేరువగా ఉండాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు వివరించారు. యువ సంవాద్ అనేది కేవలం గిరిజన యువతకే కాకుండా అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించినప్పుడు ప్రతిచోటా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. భావి తరాల భవిష్యత్తును క్రమబద్ధంగా మార్చాలంటే ఇలాంటి కార్యక్రమాలు ముఖ్యమని పేర్కొన్నారు.

**గిరిజనుల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా..** కార్యక్రమం సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు నిరుపమ్ చక్మా, జాటోతు హుస్సేన్, సెక్రటరీ ప్రశాంత్ కుమార్ సింగ్.. కమిషన్ విధివిధానాల గురించి వివరించారు. ఎస్టీల హక్కులు, ప్రయోజనాలను పరిరక్షించడం. రాజ్యాంగం, చట్టాల ద్వారా ఎస్టీలకు కల్పించిన రక్షణలను పర్యవేక్షించడం, ఎస్టీల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి సూచనలు చేయడం, ఎస్టీలపై జరిగే వివక్ష, అన్యాయాలు, హక్కుల ఉల్లంఘనలపై విచారణ చేపట్టడం, గిరిజన యువతకు విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలను పెంపొందించేందుకు సూచనలు చేయడం, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వ పరిరక్షణకు తోడ్పాటు అందించడం వంటి వాటిని వివరించారు. కార్యక్రమం సందర్భంగా కమిషన్ ఛైర్మన్, సభ్యులు.. యువతతో ప్రత్యక్షంగా సంభాషించి విద్య, ఉపాధి, ఉన్నత విద్యలో ఎదురవుతున్న సవాళ్లు, సమస్యలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. యువత విజ్ఞప్తులను పరిశీలించి తగిన సిఫార్సులు ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. రాష్ట్రంలో గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా నీట్, జేఈఈ పోటీ పరీక్షలకు అందిస్తున్నశిక్షణ, స్టడీ సర్కిళ్ల ద్వారా సివిల్స్ కోచింగ్, పరిశ్రమల స్థాపన దిశగా గిరిజన యువతను ప్రోత్సహించడం, వివిధ పథకాలు, ఉపకారవేతనాలు తదితర అంశాలను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంఎం నాయక్, డైరెక్టర్ ఎస్.భార్గవి వివరించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం.ఫణి ధూర్జటి, యువజన సంక్షేమ శాఖ అధికారి డా. కొల్లేటి రమేష్, గిరిజన విద్యార్థులు, గిరిజన యువత ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రాక్షస పాలన నుంచి రాష్ట్ర విముక్తికి రెండేళ్లు

- విధ్వంసం...విద్వేషం...వినాశనం... ఇదే జగన్ ఐదేళ్ల పాలనకు నిర్వచనం
- వైసీపీ ఫేక్ బుక్‌లెట్లతో నిజాలు మారవు
- గొడ్డలి పోటు... వెన్నుపోటు... పేటెంట్ జగన్‌దే
- కేవలం 24 నెలల్లో అభివృద్ధి, సంక్షేమానికి కొత్త దిశ చూపిన కూటమి ప్రభుత్వం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి,జూన్ 4 (వార్తాప్రభ) :** వైసీపీ రాక్షస పాలన నుంచి ఆంధ్రప్రదేశ్ విముక్తి పొంది రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు వైసీపీ అరాచక, విధ్వంసక రాజకీయాలకు చరమగీతం పాడారని, ప్రజల స్పష్టమైన తీర్పును అంగీకరించలేకనే వైసీపీ నాయకులు నిరసనల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. వైసీపీ నిరసనలు ప్రజాస్వా మ్యంలో ప్రజలు ఇచ్చిన తీర్పును అవమానించే చర్యలేనని అచ్చెన్నా యుడు అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని, ప్రతిపక్షాల గొంతు నొక్కి, భయాందోళనల వాతావరణంలో పాలన సాగించారని మండిపడ్డారు. మహానాడు ఘన విజయాన్ని చూసి అసూయ, అక్కసు, ద్వేషంతో రగిలిపోతున్న వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి మరోసారి ఫేక్ బుక్‌లెట్ విడుదల చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం

- 8లో

# పెడనలో బోధన సామర్థ్యపు శిక్షణ



**పెడన,జూన్ 4 (వార్తాప్రభ) :** జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష కృష్ణాజిల్లా వారు సంయుక్తంగా జ్ఞాన ప్రకాష్ అనే ట్రైనింగ్ లో భాగంగా పెడన నియోజకవర్గ పరిధిలోని 4 మండలములోని 1వ మరియు 2వ తరగతి బోధిస్తున్న ఎస్.జీ.టీ ఉపాధ్యాయులకు ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి అనే అంశాలపై బోధనా సామర్థ్యాభివృద్ధి శిక్షణను ఈనెల 4 నుండి ది ఈనెల 6 వరకు నాన్ రెసిడెన్షియల్ విధానంలో పెడన లోని బట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రారంభమైంది .ఈ సందర్భంగా మచిలీపట్నం డి.వై.ఈ.ఓ శేఖర్ సింగ్ మాట్లాడుతూ మారుతున్న విద్యా సంస్కరణ లో భాగంగా ప్రతీ ఒక్క ఉపాధ్యాయుడు బోధనా సామర్థ్యాలపై ప్రావీణ్యం పొందాల్సిన అవసరం ఉందన్నారు.ఎం ఈ వో 1 ఎన్ సలోమి మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం పాఠశాలలకు సరఫరా జి ఎఫ్ ఎల్ ఎన్ మెటీరియల్ చదువులో వెనుకబడిన విద్యార్థుల విద్యా సామర్థ్యాల పెంపుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఆ బోధనా ఉపకరణాలు ఏ విధంగా వినియోగించి బోధించాలో ఈ శిక్షణలో నేర్పుతారన్నారు. కోర్సు డైరెక్టర్ గా పెడన ఎం ఈ వో 2 వై వి హరనాథ్ కో డైరెక్టర్ గా గూడూరు ఎం ఈ వో 2 సుబ్రమణ్యం వెన్యూ ఇంచార్జీ గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిర వ్యవహరించిన ఈ శిక్షణకు పెడన, గూడూరు బంటుమిల్లి కృతివెన్ను మండలాల నుండి సుమారు 250 మంది ఉపాధ్యాయులు ఒక కీ రిసోర్స్ పర్సన్ 12 మంది జిల్లా రిసోర్స్ పర్సన్ లు, పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమం



**విస్సన్నపేట,జూన్ 4 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అందించకుండా రెండేళ్లుగా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని వైసిపి నిరసన ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహాలకు పూలదండలు వేసిన వాళ్ల అర్పించారు. అనంతరం జరిగిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల నాయకులు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం నాడు విడుదల చేసిన మోసపూరిత హామీల మేనిఫెస్టో దహన కార్యక్రమం నిర్వహించారు.

# బాలు గానం మహోన్నతం..

## ఎస్ పి అవార్డు ప్రధానోత్సవం



**ఘంటసాల/అవనిగడ్డ,జూన్ 4 (వార్తాప్రభ) :** గాయక ఘంటసాలకు సిసలైన వారసునిగా బాలు గానం ఎంతో మహోన్నతంగా వెలుగొందినదని జడ్ పి మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ పేర్కొన్నారు.గాయక ఘంటసాల కచేరి 60 ఏళ్ళ కార్యక్రమంలో భాగంగా ఎస్ పి బాల సుబ్రహ్మణ్యం జన్మదినోత్సవాన్ని గురువారం ఘంటసాలలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జలధీశ్వరాలయం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో కంకిపాడుకు చెందిన జి. జయరాజు కు , ఏలూరు రంగాపురంకు చెందిన యు. మోహనరావు కు బాలసుబ్రహ్మణ్యం అవార్డును బహుకరించారు. అనంతరం బాలసుబ్రహ్మణ్యం పాటలను గాయకులు ఆలపించి ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంచి పీఠం వేదపాఠశాలలో వేదంను అభ్యశిస్తున్న చిన్నారి వేలన్ శర్మ ను, వారి కుటుంబ సభ్యులను, గాయకుడు కొక్కిలిగడ్డ కరుణశ్రీ ని సత్కరించారు.తొలుత ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం చిత్రపటానికి జడ్ పి మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, పామర్రు ఘంటసాల కళాపీఠం వ్యవస్థాపకులు కాటూరి మురళీ కృష్ణ, ఘంటసాల కళాసమితి అధ్యక్ష కార్యదర్సులు ఘంటసాల కృష్ణ మోహన్, పోతన వెంకటేశ్వరరావు, వేమూరి గోపాల కృష్ణ, గాయకులు నివాళులు అర్పించారు. ఆలయ అర్చకులు చావలి కృష్ణ ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పిల్లలు ఉండాల్సింది పాఠశాలల్లోనే పనిలో కాదు



**కృత్తివెన్ను,జూన్ 4 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెపాలెం గ్రామంలోని గురువారం నాడు హాజరు తక్కువగా ఉన్నటువంటి విద్యార్థులను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్యప్రకాష్ కలసి వారికి అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు ఉండవలసింది తరగతి గదిలోనే అని కర్మాగారాల్లో కాదని బాల్యం అనేది అమూల్యమైనదని దానిని వృధా చేసుకోవద్దని కోరారు. రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ జిల్లా విద్యాశాఖ అధికారి యు వి సుబ్బారావు ఆదేశానుసారం ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా పల్లెపాలెం ఉపాధ్యాయులు ఈ క్యాంపైన్ నిర్వహించారు. ప్రధాన ఉపాధ్యాయులు టీవీ వి ప్రసాద్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

# కూటమి ప్రభుత్వం రాజముద్రతో పాస్ బుక్స్ అందిస్తూ రైతులకు భరోసా ఇస్తోంది

## -నడకుదురులో పాస్ బుక్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్.





**చల్లపల్లి/అవనిగడ్డ,జూన్ 4 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం రాజముద్ర తో పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తూ రైతులకు భరోసా ఇస్తోందని ఎంఎల్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం చల్లపల్లి మండలం నడకుదురు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నడకుదురు, నిమ్మగడ్డ రెవిన్యూ గ్రామాల పరిధిలోని 571 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్ బుక్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిధిగా విచ్చేసి పాస్ బుక్స్ పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పారదర్శకంగా భూముల రీ-సర్వేను తగిన సమయం కేటాయించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి భయాందోళన లేకుండా తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయటమే కాకుండా, గత ముఖ్యమంత్రి ఫోటో ఉన్న సర్వే రాళ్లు తొలగించి నూతన రాళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా గత ముఖ్యమంత్రి ఫోటోతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాల స్థానంలో కూటమి ప్రభుత్వం రాజముద్రలతో నూతన పాస్ బుక్స్ మంజూరు చేసి రైతులకు భరోసా కల్పించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు పాస్ బుక్స్ ఇచ్చే ముందే రైతు స్వయంగా పాసు పుస్తకంలో వివరాలు సరిచూసుకొని అభ్యంతరాలు ఉంటే తెలియజేసే అవకాశం కల్పించినట్లు తెలిపారు. తద్వారా పారదర్శక పరిపాలనకు తమ కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసినట్లు తెలిపారు. రానున్న వ్యవసాయ సీజనులో ఎల్-నీనో, యుద్ధ వాతావరణం నేపథ్యంలో ఎదురయ్యే పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని తెలిపారు. అనంతరం రైతులకు పాస్ బుక్స్ పంపిణీ చేశారు.

**నారా లోకేష్ సేవా సమితి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన వేడుక..** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం రెండెళ్ళ పాలన పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని నారా లోకేష్ సేవా సమితి ఆధ్వర్యంలో సమితి అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు నేతృత్వంలో లోకేష్ సేవా సమితి ప్రతినిధులు ఏర్పాటు చేసిన కేకును స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ కట్ చేసి పంపిణీ చేశారు.కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనను వివరిస్తూనే గత ప్రభుత్వ విధ్వంసాలను, వైఫల్యాలను బుద్ధప్రసాద్ ఎండగట్టారు.ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ ను లోకేష్ సేవా సమితి ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, తహసీల్దార్ ద్రోణవల్లి వనజాక్షి, డీటీ జీ.శ్రీలత, రీ-సర్వే డీటీ చిన్నం సీలిమ, టీడీపీ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, నాదెళ్ల వెంకట నరసయ్య, ఎస్ఐ దుర్గా ఆంజనేయులు, ఇంచార్జి పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్ర రావు, వీఆర్ఓలు దుర్గాప్రసాద్, కళ్లేపల్లి బేబీ, పెనుమూడి వెంకటేశ్వర రావు, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ మాజీ ఎమ్మెల్యే స్వామి దాస్



**తిరువూరు,జూన్ 4 (వార్తాప్రభ) :** తిరువూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామి దాస్ ఆధ్వర్యంలోబోసుబొమ్మ సెంటర్లో "చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలు చేసివెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమానికి భారీగా హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు స్వామి దాసు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజలకు తెలుగుదేశం జనసేన పార్టీలు కలిసి ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన వాగ్దానాలు ఒక్కటి కూడా నెరవేర్చులేకపోవటంతో ప్రజల్లో అసహనం అసమర్ధ ముఖ్యమంత్రి పాలన డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ఎన్నికల మేనిఫెస్టో తగలబెట్టారు నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఎన్నో అబద్ధాలు చెప్పి అధికారం చేపట్టారు ఎన్నికలలో ప్రజలకు చెప్పిన అన్ని వాగ్దానాలు నెరవేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు పూర్తి చేశారు రాష్ట్ర ప్రజలకు ఇప్పటివరకు ఒక సంక్షేమ పథకం ప్రజలకు అందించటంలో రాష్ట్ర ప్రభుత్వ విఫలమైంది యువతకు 20 లక్షలు ఉద్యోగాలు అన్నారు ఎక్కడ ఇచ్చినట్టు కనబడటం లేదు నిరుద్యోగ యువతకు నెలకు మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి అన్నారు ఎక్కడ కనబడటం లేదు తల్లికి వందనము ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థులకు పదిహేను వేల రూపాయలు ఇస్తానన్నారు దానిలో 20 లక్షల మందికి కోత పెట్టారు ఇచ్చే పదిహేను వేల రూపాయల్లో 13000 12000 రూపాయలు ఇచ్చి కొత్త పెట్టారు ఎస్సీ ఎస్టీ బీసీలకు 50 సంవత్సరాల నిండితే పెన్షన్ ఇస్తానన్నారు మహిళలకు మహిళలకు నెలకు 1500 రూపాయలు ప్రోత్సాహం అన్నారు ఏది ఎక్కడ ఎవరికిచ్చారు ఎలా ఎన్నో మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారమునకు వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేసి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్నాడు మోసపూరిత వాగ్దానాలు మాని ప్రజలకు మీరు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చాలని స్వామి దాస్ డిమాండ్ చేశారు

# పి ఎల్ ఐ పథకం ద్వారా ఆర్థిక భద్రత శ్రీకర్ బాబు



**అమలాపురం,జూన్ 4 (వార్తాప్రభ) :** భారత తపాల శాఖ ఆధ్వర్యంలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పి ఎల్ ఐ) పథకం ద్వారా పాలసీ దారుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించబడుతున్నది అని అమలాపురం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ . శ్రీకర్ బాబు గురువారం తెలియచేసారు. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీదారుడు (లేటు) పి. విద్య సాగర్ 5 లక్షల పి ఎల్ ఐ పాలసీ : 0000006323310 ను సంవత్సరానికి రూ. 25,310 ప్రీమియం చెల్లించే విధంగా ది. 11.04.2022 తేదీన ప్రారంభించి కేవలం మూడు సంవత్సరాలు కొనసాగించిన తరువాత ఆకస్మికంగా రోడ్డు ప్రమాదం లో మరణించారని,ఈ పాలసీ క్లెయిమ్ నిమిత్తం నామినీ గా ఉన్న పి. ప్రసన్న కుమార్ కి ఆరు లక్షల పది వేల పద్దెనిమిది రూపాయల విలువైన చెక్ ను పోస్టల్ సూపరింటెండెంట్ . ఎస్. శ్రీకర్ బాబు పి. ప్రసన్న కుమార్ కి అంధించడం జరిగినది అని తెలియ చేశారు . ఈ సందర్భంగా . ఎస్ శ్రీకర్ బాబు మాట్లాడుతూ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పి ఎల్ ఐ) పథకం ద్వారా తక్కువ ప్రీమియంతో అధిక భద్రత ను అందిస్తూ కుటుంబాలకు ఆర్థిక భద్రత తపాల శాఖ కల్పిస్తుంది అని , ప్రజలు అందరూ ఈ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ( పి ఎల్ ఐ), రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (ఆర్ పి ఎల్ ఐ) పథకాల్లో చేరి వారి కుటుంబ భవిష్యత్తును సురక్షితం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం హెచ్ ఓ పోస్టు మాస్టర్ బి. వెంకన్న , సిపిసి ఇంచార్జి ఎం. ఏకాంబరం ఏవో ,తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

# 2025-2026 సీజన్ లో నీటి సంఘాలు చేసిన పనులకు అనుమతి ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

## -సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు "ఆళ్ళ"



**హనుమాన్ జంక్షన్,జూన్ 4 (వార్తాప్రభ) :** గత 2025-26 సీజన్ లో కాలువల నిర్వహణ మరియు పర్యవేక్షణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం రు.344 కోట్లు మంజూరు చేయగా వివిధ ప్రాజెక్టుల్లో నీటి వినియోగదారుల సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీలు 7,193 పనులను అన్ని రకాల అనుమతులు తీసుకుని పూర్తి చేయటం జరిగింది. ఈ పనులకు బిల్లులు చెల్లించుటకు హెడ్ ఆఫ్ ఎక్కౌంట్లో సాంకేతికపరమైన ఇబ్బంది ఉండటం వలన బిల్లులు చెల్లించుటకు అవరోధం ఏర్పడింది. దీని మీద ఈ విషయాన్ని పనులు చేసిన సాగునీటి సంఘాల రాష్ట్ర ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి, రాష్ట్ర జలవనరుల శాఖామంత్రివర్యులు డా॥నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్ళగా వారి ఆదేశాల మేరకు కమీషనర్ సూచనలతో ఈ పనులకు బిల్లులు చెల్లించటానికి హెడ్ ఆఫ్ అక్కౌంట్ ను మార్చి ఈరోజు రాష్ట్ర జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ జీ.ఓ.ఆర్.టి. నెం.302 ను జారీ చేశారు. దీనిపై సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, రాష్ట్ర జలవనరుల శాఖామంత్రివర్యులు డా॥నిమ్మల రామానాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# వెన్నుపోటుకి రెండేళ్లు

## రాబోయే రోజుల్లో అంతా మోసం:ముద్రగడ గిరి



**రౌతులపూడి,జూన్ 4 (వార్తాప్రభ) :** రౌతులపూడి మండలం ఆయా గ్రామ వైఎస్సార్ సీపీ కార్యకర్తల నడుమ చంద్రబాబు వెన్ను పోటుకు రెండేళ్లు అనే కార్యక్రమానికి ప్రతిపాడు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్చార్జి ముద్రగడ గిరి అధ్యక్షతన పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అభిమానులు హాజరుకాగా వీధి వీధినా ప్రజలకు వెన్నుపోటు దగా అనే నినాదంతో ప్రజలకి వివరించారు. చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోను మోసపూరితమైనదని వీధుల్లో వాటిని నిప్పంటించారు.ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ముద్రగడ గిరి మాట్లాడుతూ వెన్నుపోటుకి రెండు ఏళ్ళు కార్యక్రమం ప్రతి ఒక్క కార్యకర్తల ప్రజలు గమనించుకోవాలని కోరారు.ఇచ్చిన ఆమీని తుంగలోకి తొక్కి అధికారం చేజిక్కించుకున్న తర్వాత ప్రజలు అబద్ధాలకే పట్టం కడతారన్న ధీమాతో చంద్రబాబు ఉన్నారని అబద్ధాల హామీలకు ప్రజలు మొగ్గు చూపుతారా లేక ఇచ్చిన మాటను తప్పకుండా ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేసే వైఎస్సార్ సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి మాట వింటారా. మీరే ఆలోచించుకొని నిర్ణయం తీసుకోవాలని రాబోయే ఎన్నికల్లో ఇటువంటి మోసపూరితమైన హామీలకు స్వస్తి పలకాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర యువ నాయకులు వాసిరెడ్డి జమీలు జెడ్పిటిసి దివాణం,ఎ. సాంబమూర్తి సిహెచ్.సత్యనారాయణ ఆయా గ్రామ కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారానే రైతులకు ఎరువులు...

## -కృత్తివెన్ను వ్యవసాయ అధికారి మాధురీ కిరణ్...



**కృత్తివెన్ను,జూన్ 4 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశానుసారం ఇకనుండి ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారానే రైతులకు సరఫరా చేయడం జరుగుతుందని కృత్తివెన్ను వ్యవసాయ అధికారి మాధురి కిరణ్ తెలియజేశారు. గురువారం మండల పరిధిలోని చిన పాండ్రాక గ్రామంలో ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ గురించి రైతులకు ఏవో అవగాహన కల్పించారు. పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్ర ప్రభుత్వం కాకినాడ కృష్ణాజిల్లాలను ఎన్నుకోవడం జరిగిందని, ఈ నూతన విధానంలో రైతులు సాగు చేస్తున్న భూమి విస్తీర్ణం మరియు పంటల ఆధారంగా రైతులకు ఎరువుల కేటాయింపు జరుగుతుందన్నారు. ఈ యాప్ ను రైతులు తమ స్మార్ట్ఫోన్లో ఇన్స్టాల్ చేసుకుని రైతులు స్వయంగా తమకు కావలసిన ఎరువులను బుక్ చేసుకోవచ్చని మాధురి కిరణ్ తెలియజేశారు. బుక్ చేసుకున్న తర్వాత ఒక క్యూఆర్ కోడ్ మరియు బుకింగ్ ఐడి జనరేట్ అవుతుందని ఆ క్యూఆర్ కోడ్ మరియు ఐడిని ఎంపిక చేసుకున్న దుకాణానికి వెళ్లి ఆ దుకాణంలో ఈపాస్ మిషన్లో స్కాన్ చేసుకుని రైతులు వారికి కావలసిన ఎరువులను కొనుగోలు చేసుకోవచ్చని వ్యవసాయ అధికారి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చిన పాండ్రాక గ్రామ రైతులు వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు....

# ఎరువుల దుకాణాలు తనిఖీ



**తిరువూరు,జూన్ 4 (వార్తాప్రభ) :** తిరువూరులో ఎరువులు, పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన-ఆర్డీవో ఏ.కుమార్.. యూరియా,డిఏపి ఇతర తెలంగాణకు అక్రమంగా తరలించకుండా తీసుకునే చర్యలను వివరించిన-ఆర్డీఓAPAIమీ యాప్ ద్వారానే రైతులకు కావాల్సిన మేరకే మాత్రమే యూరియా అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.. ఆర్డీఓ ఏ కుమార్..తనిఖీల్లో పాల్గొన్నవ్యవసాయశాఖ అధికారిని పి పద్మా, ఎస్సై శాతకర్ణి..

# కొప్పినీడి తాయారమ్మ సంస్మరణ సభలో పాల్గొన్న జనసేన పార్టీ సీనియర్ నాయకులు లింగం నాగేశ్వరరావు...



**కృత్తివెన్ను,జూన్ 4 (వార్తాప్రభ) :** అనారోగ్యంతో ఇటీవల కన్నుమూసిన కొప్పినీడి తాయారమ్మ సంస్మరణ సభ గురువారం నాడు మల్లేశ్వరం లో వారి స్వగృహం నందు జరిగింది.ఈ సంస్మరణ సభలో పాల్గొని వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన జనసేన పార్టీ పెడన నియోజకవర్గ సీనియర్ నాయకులు లింగం నాగేశ్వరరావు. ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియాలో సేవలు అందిస్తున్న దివంగత కొప్పినీడి తాయారమ్మ కుమారులు కొప్పినీడి నారాయణ - కృష్ణ మూర్తి సోదరులును లింగం నాగేశ్వరరావు మరోసారి పరామర్శించి అనంతరం వారి కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను మనో ధైర్యం కల్పించారు ఈ పరామర్శ కార్యక్రమంలో అల్లం సత్యనారాయణ మరియు మండల జనసేన నాయకులు మరియు సన్నిహితులు పాల్గొన్నారు

# ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన ఆర్డిఓ కుమార్



**విస్సన్నపేట,జూన్ 4 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఎరువుల దుకాణాలను తిరువూరు ఆర్డీవో కుమార్ తనిఖీ చేశారు. యూరియా ఐ ఎఫ్ ఎం ఎస్ స్టాక్ స్టాక్ గ్రౌండ్ స్టాక్ ను పరిశీలించారు ఎరువులు అనధికారకంగా అమ్మకాల జరిపితే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి వ్యవసాయ శాఖ ఏవో జి రాజలక్ష్మి ఎస్ ఐ అర్జునరాజు డిటి విజయభాస్కర్ ఏఈఓ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వైసిపి పెద్దలు



**విస్సన్నపేట,జూన్ 4 (వార్తాప్రభ) :** స్థానిక మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సిద్దెల మంగయ్యకు వైసీపీ పెద్దలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే కాలంలో రాజకీయంగా ఆర్థికంగా అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆ దేవదేవుని దీవెనలు ఎల్లవేళలా ఉండాలని ఆయుర్ ఆరోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని తమ ఆశీస్సులు అందిస్తున్నామన్నారు.

# అభివృద్ధిని ఓర్వలేక ఎమ్మెల్యే గాంధీని వ్యక్తిగతంగా కించపరిస్తే ఊరుకోం.

## -కబర్ధర్ అంటున్న జిల్లా గణేష్ నేత



**కూకట్ పల్లి, జూన్ 4 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గ అల్విన్ కాలనీ శంశిగూడా ప్రాంతంలో మీడియా మిత్రుల సమావేశం లో డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్ తోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ తీవ్రంగా అనిల్ రెడ్డిని తీవ్రంగా హెచ్చరించడం జరిగింది. ఎమ్మెల్యే గాంధీ గడిచిన నెల రోజుల వ్యవధిలో పలుమార్లు ఆల్విన్ డివిజన్ వచ్చిన విషయం కలుండి చూడలేని నువ్వు మా నాయకుడి పట్ల అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం. వంద ఫీట్ల రోడ్డు మరియు ఎల్లమ్మ చెరువు సుందరికారణ పనుల నిర్మాణంలో భాగంగా వెలువడిన డ్రైనేజి సమస్యను పెద్దది చేసి ఎమ్మెల్యే గాంధీని వ్యక్తిగతంగా టార్గెట్ చేసి రాజకీయ లబ్ది పొందలనుకున్న అనిల్ రెడ్డి కబర్ధర్, ధర్నాలు పేరుతో ట్రాఫిక్ సమస్య సృష్టించి పోలీస్ అధికారు కర్తవ్యాన్ని భంగం కలిగించి వారి మాటను వినకుండా గుండల్లాగా వారిపైన దురుసుగా ప్రవర్తిస్తూ అధికారులని నెట్టివేయడం చట్టాన్ని అతిక్రమిచినవారు మీరు కదా, నీవు రాజకీయంగా ఎదగాలి అనుకుంటే ప్రజాసమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్య సాధ్య అసాద్యలనుతెలుసుకొని పరిష్కర మార్గం చూపితే ప్రజలు అర్శిస్తారు కానీ వ్యక్తిగత రాజకీయాలకొరకు ప్రజలను ఇబంది పెడితే చూస్తూ ఉరుకోవడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా లేరు ఎల్లమ్మ చెరువు పూడికతీత వచ్చే వర్షాకాలంలోపు చేయాలన్నదే మా ఎమ్మెల్యే గాంధీ ఉద్దేశం ఒక సారి వర్షాలు పడి చెరువులో వర్షపు నీరురాక మురుగు నీరు వస్తే సంవత్సర కాలం పాటు మురుగు నీటి దుర్వాసనతోపాటు దోమల బెడదతో చుట్టుపక్కల జనాలు నివసించలేని పరిస్థితి అది మన కళ్లరా చూసినం రెండోపక్క రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా ఇండ్లు కోల్పోతున్న పేద మధ్యతరగతి ఇంటి యజమానులను ఎమ్మెల్యే గాంధీ పిలిచి వారి కష్టానష్టాలను విని అధికారులను ఒపించి టీడీఆర్ ఇపిస్తానని మాట ఇచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు రొడ్డు విస్తరణ భాగంగా కూల్చివేతలు కొనసాగించడం జరిగింది అప్పటి వరకు గాంధీ వెంట ఉన్న అనిల్ రెడ్డి కూల్చివేతల్లో తన ఇల్లు కోల్పోవడం ఓర్వలేని వ్యక్తి మరునాడే బిఆరెస్ నాయకులతో లోపయిక్తమై అభివృద్ధిని అడ్డుకునే కార్యక్రమం చేసింది నువ్వు అనే విషయం ఆల్విన్ శంశిగూడా ప్రజలు గమనిస్తూనే వున్నారు. పది సంవత్సరాల పాలనల్లో కేటిఆర్ వచ్చి హోసింగ్ బోర్డ్ నుండి సర్ధర్జి కాలనీ వరకు వంద పీట్ల రోడ్డు శాంక్షన్ చేసి విస్మరించి ఆల్విన్ కాలనీ అభివృద్ధిని అడ్డుకుంది బిఆరెస్ కాదా ఇప్పుడుకుడా బిఆరెస్ నాయకుల బంధువుల ప్రయివేట్ స్థలానికి టీడీఆర్ ఇస్తున్నపటికి ఏదోవిదంగా అడ్డుకునే ప్రయత్నం చేస్తూ అభివృద్ధిని అడ్డుకునే కార్యక్రమం చేస్తూనే ఉన్నారు చిత్తశుద్ధి ఉంటే వారిని ఒపించాలని డిమాండ్ చేస్తున్న అలచేస్తే ఒక వారంలో డ్రైనేజి పొంగకూడా శాశ్వతంగా పైపులైన్ వేసి ప్రజలకు అంకితం చేయమని అన్నారు. రోడ్డు విస్తరణలో ఎలక్ట్రికల్ పోల్స్ అడ్డుతొలగిచే కార్యక్రమం హెచ్ఎమ్ డిఏ అధికారులను సమన్వయ పరుస్తూ యుజిడి వాటర్ లైన్ సమస్యలను అధిగమిస్తూ శరవేగంగా పనులు కొనసాగుతున్న విషయం ప్రజలు చూస్తూనే ఉన్నారు ఇకనైనా కోడిగుడ్డు మీద ఈకలు పీకే కార్యక్రమ మానుకోని ప్రజా క్షేత్రంలో వ్యకిగత దూషణలు మానుకొని ప్రజల సమస్యలపైన దృష్టి సారించి ప్రజల మన్ననలు పొందితే తప్ప రాజకీయ భవిష్యత్తు ఉండదని సూచించారు. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో నెలకొన్న వివిధ సమస్యలను మున్సిపల్ వాటర్‌వర్క్స్ అధికారులు ఎవరు చెప్పిన విస్మరిచకుండా యుద్ధప్రాతికన సమస్య పరిష్కరించాలని లేని పక్షాల్లో అధికారులపైన చర్యలు తీసుకునే విదంగా మా నాయకుల దృష్టికి తీసుకెళ్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పజా సమస్యల పరిష్కారమే ప్రజా పాలన.- ప్రగతి ప్రణాళిక ప్రధాన లక్ష్యం : జిల్లా కలెక్టర్ అంకిత్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 04,** (వార్తాప్రభ),ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామ సభకు జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6వ తేదీ నుండి అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా అమలు చేయబడుతోందని తెలిపారు. గ్రామ సభలు ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను చేరవేసే సమర్థవంతమైన వేదికలని అన్నారు. విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్యం, వర్షాకాలంలో అంటువ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని అన్నారు .రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు పంట మార్పిడి విధానాలను అనుసరించాలని, వ్యవసాయ శాఖ సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని సూచించారు. ఎరువులు, పురుగుమందుల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పంటల దిగుబడులు పెరిగేలా ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు. గ్రామాల్లో సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే అలవాటు ప్రతి కుటుంబం అలవరుచుకోవాలని కోరారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐఆర్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హుల పేర్లను జాబితా నుండి తొలగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక వసతులు, డిజిటల్ విద్య, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, రైతులు, గ్రామస్థులు పంట పొలాలకు వెళ్లే రహదారుల అభివృద్ధి, గ్రామంలోని విద్యుత్ అదనపు లైన్లు , అంతర్గత రహదారుల నిర్మాణం, తాగునీటి కి ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందడమే లక్ష్యం!!

**● ప్రజల భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి ● అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే ప్రగతి ● రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**






పెద్దపల్లి/గోదావరిఖని:జూన్ 4 (వార్తాప్రభ ప్రతినిధి) గోదావరిఖనిలోని ఆర్‌సీఓఏ క్లబ్‌లో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన క్లస్టర్ స్థాయి ప్రత్యేక వార్డు సభకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన స్థానిక ప్రజాసమస్యలు, నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ స్థానిక అవసరాలను గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన ప్రణాళికలతో ముందుకు సాగాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, నగర పరిధిలోని అన్ని డివిజన్లలో ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు వంటి కనీస మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని రకాల అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత కాలపరిమితిలోగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను గట్టిగా ఆదేశించారు. ప్రభుత్వ పరంగా అందుతున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఎలాంటి అవకతవకలు లేకుండా, అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి నేరుగా చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. కేవలం ప్రభుత్వ ప్రయత్నాలే కాకుండా, ప్రజల చురుకైన భాగస్వామ్యంతోనే నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించే దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎంతో ఉత్సాహంగా సాగిన ఈ ప్రత్యేక వార్డు సభ కార్యక్రమంలో నగర మేయర్, స్థానిక కార్పొరేటర్లు, వివిధ విభాగాల ప్రభుత్వ అధికారులు, నియోజకవర్గ ముఖ్య ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

# 'నేల'నమ్మకానికి సరికొత్త విలువ..!!

**● ల్యాండ్ వాల్యూ అప్, కొత్త ధరలకు గ్రీన్ సిగ్నల్ ● నేటి నుంచే కొత్త భూముల ధరలు ● వ్యవసాయ భూమికి రూ.2.75 లక్షలు ●గజం ధర ఫిక్స్, ఏరియావారీగా కొత్త విలువలు ● ధరల పెంపు రియల్ ఎస్టేట్ ల్యాండ్ మార్కెట్ హీట్ పెంచనుందా ● "రీడ్ ది స్టోరీ" వార్తాప్రభ**









పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)తల్లి లాంటి భూమి.. కేవలం మట్టి కాదు, ఒక సెంటిమెంట్. తాత ముత్తాతల కాలం నాటి జ్ఞాపకం.. రేపటి తరం భవిష్యత్తుకు భరోసా. అలాంటి మన నేలతల్లి విలువ రేపటి నుంచి సరికొత్తగా మారబోతోంది. తెలంగాణవ్యాప్తంగా భూముల కొత్త మార్కెట్ విలువలు నేటి నుంచే అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం సరికొత్త ధరలను ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. పల్లె గుండె నుంచి ఐటీ హబ్ మెరుపుల వరకు.. ఈ సరికొత్త మార్కెట్ రేట్లు ఎలా ఉన్నాయో ఒకసారి చూద్దాం.

**పల్లె సీమల్లో పసిడి పంట..**

**వ్యవసాయ భూముల కనీస ధర ఎంతంటే?** కంటికి రెప్పలా కాపాడుకునే వ్యవసాయ భూములకు ఇకపై మరింత గౌరవం దక్కనుంది. రాష్ట్రంలో వ్యవసాయ భూముల కనీస ధరను ఎకరాకు రూ.2.75 లక్షలుగా ప్రభుత్వం ఖరారు చేసింది. పల్లెల్లో కష్టపడే రైతు శ్రమకు, వారి స్థిరాస్తికి ఇదొక బలమైన భరోసా ఇవ్వనుంది.

**గ్రేటర్ పరిధిలో 'గ్రేట్' రేట్లు.. ఖాజాగూడ టాప్!**నగర కలల సౌధాలకు డిమాండ్ మామూలుగా లేదు. మహానగర విస్తరణలో భాగంగా సరికొత్త నంబర్లు నమోదయ్యాయి. గ్రేటర్ పరిధిలో ఎకరం కనీస ధర రూ. 15 లక్షలుగా నిర్ణయించారు. ఇక అన్నింటికంటే హాట్ టాపిక్‌గా నిలిచింది ఖాజాగూడ. ఇక్కడ గరిష్టంగా ఎకరం ధర అక్షరాలా రూ. 30 కోట్లుగా పేర్కొంది ప్రభుత్వం. అవును, మీరు చదివింది నిజమే.. ఐటీ హబ్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచిన ఈ ప్రాంతంలో భూమి బంగారం కంటే విలువైందిగా మారిపోయింది. గజం చొప్పున.. ఎక్కడ ఎంత? (ప్లాట్ల కనీస ధరలు)మీరు ఇల్లు కట్టుకోవాలన్నా, భవిష్యత్తు కోసం దాచుకోవాలన్నా.. చదరపు గజానికి ప్రభుత్వం నిర్ణయించిన కనీస రేట్లు ఇలా ఉన్నాయి:గ్రామీణ ప్రాంతాలు రూ. 600 మున్సిపాలిటీలు రూ. 1,000 కార్పొరేషన్లు రూ. 1,500 హెచ్ఎండిఏ పరిధి రూ. 2,000

**మట్టితో బంధం.. మారిన విలువ!** రియల్ ఎస్టేట్ గ్రాఫ్‌లు మారవచ్చు, రిజిస్ట్రేషన్ల విలువ పెరగవచ్చు. కానీ ఒక సామాన్యుడికి భూమి అనేది కేవలం ఒక డాక్యుమెంట్ కాదు.. అది వారి జీవితకాల కష్టం, పిల్లల పెళ్ళిళ్లకు కొండంత అండ, కష్టాల్లో ఆదుకునే ఆత్మబంధువు. రేపటి నుంచి మారబోయే ఈ కొత్త ధరలు సామాన్యుడి సొంతింటి కలను ఎలా ప్రభావితం చేస్తాయో, మార్కెట్‌లో ఎలాంటి ప్రకంపనలు సృష్టిస్తాయో చూడాలి!మీ భూమి, మీ ఆస్తి.. నేటి నుంచి కొత్త విలువతో మెరవబోతోంది.

# యువత భవిష్యత్తుతో పొలిటికల్ గేమ్స్ ఆడితే సహించం!!

**● నాటి పదేళ్ల అన్యాయం.. నేటి 50 వేల ఉద్యోగాలు ● స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఫోకస్.. వివేక్ వెంకటస్వామి మార్క్ ● అపోహలు సృష్టిస్తే ఊరుకోం.. బుద్ధి చెబుతాం ●లక్ష్యం ఒక్కటే.. రాష్ట్ర పురోగతి ● కేటీఆర్ వ్యాఖ్యలపై పెద్దపల్లి ఎంపీ ఫైర్, బిగ్ కౌంటర్**



పెద్దపల్లి/గోదావరిఖని:జూన్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)తెలంగాణ యువత భవిష్యత్తును అడ్డం పెట్టుకుని రాజకీయం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ బీఆర్ఎస్ నాయకులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వంటి నాయకుల తప్పుడు మాటలు, మాయమాటలు నమ్మి యువత తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని ఆయన హితవు పలికారు. గత పదేళ్ల బీఆర్ఎస్ దుష్ట పాలనలో తెలంగాణ నిరుద్యోగులకు, యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల విషయంలో ఎంతటి ఘోరమైన అన్యాయం జరిగిందో రాష్ట్ర ప్రజలందరూ కళ్లారా చూశారని ఆయన మండిపడ్డారు. నాడు నోటిఫికేషన్ల పేరిట కాలయాపన చేసి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే ఏకంగా 50 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి, అత్యంత పారదర్శకంగా నియామకాలు చేపట్టిందని గుర్తుచేశారు. యువతకు కేవలం ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా, నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్) ద్వారా అపారమైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని తెలిపారు. ముఖ్యంగా మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎన్నో అద్భుతమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలు అవుతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రజాహిత, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక, వాటిని స్వాగతించాల్సింది పోయి బీఆర్ఎస్ నాయకులు ప్రజల్లో లేనిపోని అపోహలు సృష్టిస్తూ యువతను తప్పుదారి పట్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని తీవ్రంగా విమర్శించారు. కేవలం తమ రాజకీయ ఉనికి కోసమే యువతను రెచ్చగొట్టి లబ్ధి పొందాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ సహించదని, తెలంగాణ యువత భవిష్యత్తుతో ఆడుకునే వారిని ప్రజలు క్షమించరని హెచ్చరించారు. తెలంగాణ యువత పురోగతి, ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తోందని, యువత బీఆర్ఎస్ కుట్రల వెనుక ఉన్న వాస్తవాలను గుర్తించి అభివృద్ధి పథంలో కలిసి నడవాలని ఎంపీ వంశీకృష్ణ పిలుపునిచ్చారు.

# బీఈడ్ సెట్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే సన్మానం

**మహబూబ్‌నగర్ జూన్ 04.** (వార్తాప్రభ):: విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీఈడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (బీఈడ్ సెట్)లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన మహబూబ్‌నగర్ విద్యార్థులు నీరటి ఉదయ్ కుమార్ రెడ్డి, మహ్మద్ ఒమర్ ముజాహిద్‌లను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభినందించారు. సోషల్ కేటగిరీలో 150 మార్కులకు గాను 122.58 మార్కులు సాధించి రాష్ట్రంలో 3వ ర్యాంకు పొందిన నీరటి ఉదయ్ కుమార్ రెడ్డి, గణిత విభాగంలో 150 మార్కులకు గాను 119 మార్కులు సాధించిన మహ్మద్ ఒమర్ ముజాహిద్ ప్రతిభను ఎమ్మెల్యే కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో మహబూబ్‌నగర్ జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చిన విద్యార్థులను అభినందించారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఉపాధ్యాయ శిక్షణ పొందిన వారికి ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని పేర్కొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యం.

### కేసు నమోదు చేసిన పోలీసులు.



**జవహర్ నగర్, జూన్ 4:** (వార్తాప్రభ)జవహర్ నగర్ బాలాజీ నగర్ లోని స్థానిక మదర్ తెరిసా కాలనీకి చెందిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. జవహర్‌నగర్ ఎస్‌హెచ్ఓ సైదులు తెలిపిన వివరాల ప్రకారం మదర్ తెరిసా కాలనీలో నివాసం ఉంటున్న రాజు (28) అనే వ్యక్తి, తన భార్య కీర్తిక ఇద్దరు పిల్లలతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. స్థానికంగా ఫుడ్ బిజినెస్ (ఆహార వ్యాపారం) చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. ఈనెల 1వ తేదీన రాజు పని నిమిత్తం బయటకు వెళ్లాడు. అయితే, రాత్రి అయినా అతడు తిరిగి ఇంటికి చేరుకోలేదు. బంధువులు, తెలిసిన వారి ఇళ్లలో వెతికినప్పటికీ రాజు ఆచూకీ లభించలేదు. దీంతో ఆందోళనకు గురైన రాజు భార్య కీర్తిక.. వెంటనే జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో భర్త అదృశ్యంపై ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు ప్రారంభించారు. రాజు కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్‌హెచ్ఓ సైదులు వెల్లడించారు.

## నిర్మాణ రంగ సమస్యలు పరిష్కరించ కుంటే తాత్కాలికంగా పనులు ఆపివేస్తాం

### -హెచ్చరించిన టి.బి.ఎఫ్.



**శేరిలింగంపల్లి,జూన్ 4 (వార్తాప్రభ):**సెంట్రింగ్ కార్మికుల రేట్ల పెంపును ఏ బిల్డర్స్ అసోసియేషన్ కూడా ఆమోదించలేదని తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ (టీబీఎఫ్) స్పష్టం చేసింది. నిర్మాణ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై మంగళవారం నిర్వహించిన అత్యవసర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. టీబీఎఫ్ అధ్యక్షుడు సి.ప్రభాకర్ రావు మాట్లాడుతూ,కొందరు సెంట్రింగ్ కాంట్రాక్టర్ల ప్రతినిధులు అసోసియేషన్లు రేట్లు పెంచినట్లు ప్రచారం చేస్తూ నిర్మాణ స్థలాల్లో ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. క్రెడాయ్,నేరేడుకో,టీబీఎఫ్ సహా ఏ సంస్థ కూడా రేట్ల పెంపును సమర్థించలేదన్నారు. కార్మికుల సంక్షేమానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని, అయితే బలవంతపు రేట్ల పెంపును అంగీకరించబోమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ట్రాన్స్‌ఫార్మర్లు,విద్యుత్ మీటర్ల మంజూరులో ఎదురవుతున్న ఇబ్బందులు నిర్మాణ రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని సమావేశంలో ఆందోళన వ్యక్తమైంది. విద్యుత్ శాఖ నూతన విధానాల కారణంగా బిల్డర్లు, గృహ కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కెట్ విలువల పెంపుపై స్పందించిన ప్రతినిధులు, భూముల విలువల పెంపుపై అభ్యంతరం లేదని,అయితే అపార్ట్‌మెంట్‌ల ఎస్ఎఫ్‌టీ రేట్ల పెంపు వల్ల కొనుగోలుదారులపై అదనపు భారం పడుతుందని పేర్కొన్నారు. అందుబాటు గృహాల కోసం స్టాంప్ డ్యూటీ రాయితీలు కల్పించాలని, మహిళల పేరుతో జరిగే రిజిస్ట్రేషన్లకు అదనపు రాయితీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. 22-ఏ జాబితాలో నమోదైన భూముల అంశాన్ని కూడా సమావేశంలో ప్రస్తావించారు. గతంలో అధికారిక అనుమతులతో నిర్మాణాలు చేపట్టిన ఆస్తులు కూడా ఈ జాబితాలో చేరిన సందర్భాలను పునఃసమీక్షించి సవరణలు చేయాలని విజ్ఞప్తి చేశారు. చిన్న బిల్డర్ల సమస్యల పరిష్కారం కోసం జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేయాలని నిర్ణయించారు. సమస్యలు పరిష్కరించకపోతే నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

## ప్రజలకు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నా

### - ఏం.ఎల్.ఏ. గాంధీ



**శేరిలింగంపల్లి,జూన్ 4 (వార్తాప్రభ):**మాదాపూర్ డివిజన్ పరిధిలోని హనుమాన్‌నగర్ కాలనీలో రూ.38 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) నిర్మాణ పనులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ జలమండలి, సీఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేందుకు యూజీడీ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల సమయంలో కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యూజీడీ పనులు పూర్తయిన అనంతరం రహదారి అభివృద్ధి పనులను ప్రారంభించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. పనుల పురోగతిపై అధికారులకు పలు సూచనలు చేసిన ఆరెకపూడి గాంధీ, ప్రజలకు ఎదురయ్యే ఏ సమస్యనైనా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం నరేందర్, సీఎంసీ ఇంజినీరింగ్ విభాగం డీఈ దుర్గాప్రసాద్,ఏఈ సరిత, నాయకుడు ఎర్రగడ్డ శ్రీనివాస్ యాదవ్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## షర్మిల ఎంపీ సీటుకు మోకాలడ్డుతున్నది ఎవరు ?

: వైఎస్సార్ తనయ రాజకీయాల పట్ల అమిత ఉత్సాహం కలిగిన మహిళగా వైఎస్ షర్మిలను చెబుతారు. ఆమె అన్న వైఎస్ జగన్ ద్వారా రాజకీయాలలో ప్రవేశం చేసినా ఆనక తనకంటూ సొంత రాజకీయ అస్తిత్వం కోసం ప్రత్యేక పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. వైఎస్సార్ టీపీ పేరుతో ఆమె పార్టీని తెలంగాణాలో స్థాపించి రెండేళ్ల పాటు నడిపి ఆనక కాంగ్రెస్ లో విలీనం చేశారు. ఆమెకు దానికి ప్రతిఫలంగా ఏపీసీసీ చీఫ్ పదవిని ఇచ్చారు. షర్మిల వల్ల కాంగ్రెస్ కి మేలు జరిగిందా అంటే కాంగ్రెస్ ఓటు షేర్ ని తన వైపు తిప్పుకున్న వైఎస్ జగన్ ఏపీలో అధికారం నుంచి దిగిపోవడమే షర్మిల సాధించిన ఘన విజయంగా చెప్పాలి. కనీసం ప్రతిపక్ష స్థానానికి అవసరం అయిన 18 సీట్లు కూడా వైసీపీకి రాలేదు అంటే షర్మిల ప్రభావం రాయలసీమలో మరీ ముఖ్యంగా కడప జిల్లాలో బాగానే పనిచేసింది అని విశ్లేషించారు. ఈ కారణంగానే కొన్ని సీట్లలో తక్కువ మెజారిటీ తేడాతో కూడా వైసీపీ ఓటమి పాలు అయిందని గుర్తు చేస్తారు. ఆ విధంగా చూస్తే ఈ రోజున వైసీపీ అసెంబ్లీకి వెళ్ళలేకపోవడానికి కూడా కాంగ్రెస్ కి నాయకత్వం వహించిన షర్మిల చేసిన ప్రచారం దాని వల్ల వైసీపీకి వచ్చిన అతి తక్కువ సీట్లే కారణం అని చెప్పాల్సి ఉంటుంది. మరి పరోక్షంగా కాంగ్రెస్ కి ఎంతో కొంత ఇది మేలు చేసే వ్యవహారమా కాదా అంట అది ముందు ముందు తెలుస్తుంది. కానీ షర్మిల ప్లేస్ లో ఎవరు ఉన్నా వైసీపీ ఇంత ఘోరంగా ఓటమి పాలు అయ్యేది కాదన్న చర్చ అయితే ఉంది. మరి ఇంత చేసిన షర్మిలకు కాంగ్రెస్ అధినాయకత్వం రాజ్యసభ సీటు ఇస్తామని విలీనం సమయంలో చేసిన ప్రామిస్ ని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది కదా అని కూడా అంటున్నారు.ఇక కర్నాటకలో రాజ్యసభ సీట్లు నాలుగు దాకా ఖాళీ అవుతున్నాయి. అందులో ఒక సీటుని షర్మిలకు ఇస్తారని ప్రచారం అయితే ఊపందుకుంది. ప్రత్యేకించి రాహుల్ గాంధీ పిలిపించుకుని మరీ షర్మిల దంపతులతో చర్చించారు అని కూడా వార్తలు వస్తున్నాయి. అయితే జాతీయ స్థాయిలో కేంద్ర పెద్దల వద్ద ఓకేగా ఉన్నా కూడా కర్ణాటకలో స్థానికంగా మాత్రం రాజ్యసభ సీటుని షర్మిలకు ఇవ్వడం మీద అయితే అక్కడి కాంగ్రెస్ నేతల మధ్య వర్గాల మధ్య రచ్చ జరిగే అవకాశం ఉందని అంటున్నారు. మరో రెండేళ్ళలో కర్ణాటకలో ఎన్నికలు ఉన్నాయి. దాంతో పలువురు సీనియర్లు ఆశావహులు రాజ్యసభ రేసులో ఉన్నారు. ఉనన్ సీట్ల కంటే అయిదారు రెట్లు ఆశావహులు ఉండడంతో తలనొప్పి వ్యవహారంగా మారింది అని అంటున్నారు. ఈ నేపధ్యంలో సామాజిక ప్రాంతీయ రాజకీయ సమీకరణలు సరి చూడాల్సిన అవసరం ఉంది. అంతే కాదు మాజీ సీఎం సిద్దరామయ్య సిఫార్సులు కూడా ఉన్నాయని గుర్తు చేస్తున్నారు. ఈ రకమైన టైట్ ఫైట్ మధ్య అనేక రాజకీయ పరమైన అనివార్యతల మధ్యన పొరుగున ఉన్న షర్మిలకు రాజ్యసభ టికెట్ ఇస్తే కర్ణాటక కాంగ్రెస్ లో రచ్చ జరిగే అవకాశాలు ఉన్నాయని కూడా ప్రచారం సాగుతోంది. తమకే సీట్లు లేకపోతే తామే నిరాశ పడితే వేరే రాష్ట్రానికి చెందిన వారికి ఇంత టైట్ పొజిషన్ లో ఇవ్వడం అవసరమా అన్న చర్చ కూడా లేవదీస్తున్నారు అని అంటున్నారు. దాంతో పాటు మరోసారి కాంగ్రెస్ కర్ణాటకలో గెలవడం ముఖ్యం కాబట్టి సీనియర్లు అసంతృప్తి చెందకూడదనే ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. దాంతో షర్మిలకు సీటు ఇస్తే వారంతా ఊరుకుంటారా హైకమాండ్ గట్టిగా ఈ విషయంలో పట్టుబడుతుందా లేక డీకే తాను కొత్తగా సీఎం అయిన తరువాత ఈ తలనొప్పులు ఎందుకు అని తమ సొంత రాష్ట్రానికి చెందిన వారికే రాజ్యసభ సీట్లు ఇస్తారా అన్నది వేచి చూడాల్సి ఉంది అని అంటున్నారు. ఈ అడ్డంకులు అన్నీ దాటుకుని షర్మిల రాజ్యసభ సాధిస్తే మాత్రం ఆమె గ్రేట్ అని చెప్పాల్సిందే అంటున్నారు. అంతే కాదు కాంగ్రెస్ హైకమాండ్ నిండు దీవెనలు ఆమెకు ఉన్నాయని కూడా భావించాలని అంటున్నారు

## ఎన్డీఏ కార్యాలయంలో పదో రోజు ప్రజా దర్బార్ కు విశేష స్పందన

### కష్టాల్లో ఉన్నవారికి పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయం అండగా నిలుస్తుంది.



**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో పదో రోజు నిర్వహించిన ప్రజా దర్బార్ కు విశేష స్పందన లభించింది వివిధ సమస్యలపై ఎమ్మెల్యే కార్యాలయానికి తరలివచ్చిన ప్రజలు, కూటమి కార్యకర్తల నుంచి ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్, 44 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాసరావు, 39 వ డివిజన్ జనసేన అధ్యక్షుడు ఏలూరు సాయి శరత్, 43 వ డివిజన్ జనసేన అధ్యక్షుడు బొల్లేపల్లి కోటేశ్వరరావు, బీజేపీ సీనియర్ నాయకులు దుర్వేసుల హుస్సేన్, డాక్టర్ హనుమంతరావు, పోలవరపు దుర్గారావు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు..ప్రతి ఒక్కరి సమస్యను ఓపికగా తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నారుప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు అందజేశారు. సామాజిక పెన్షన్లు, ఇళ్ళ రిజిస్ట్రేషన్లు, నూతన ఇంటికొరకు దరఖాస్తులు, తాగునీటి ఇబ్బందులు ,వైద్యం సాయం తదితర అంశాలపై వినతులు అందాయని కూటమి నేతలు పేర్కొన్నారు..ఆయా సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా పరిష్కారం అయ్యేలా చర్యలు చేపడుతున్నారు ..

**మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం**

**బీజేపీ మాజీ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్** బీజేపీ మాజీ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారికి మెరుగైన సేవలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

**సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్**

**బొడ్డుపల్లి శ్రీనివాసరావు** పశ్చిమ నియోజకవర్గం లోని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి నిరంతరం ఎన్డీఏ కార్యాలయంలో ప్రజా దర్బార్ లను నిర్వహిస్తున్నారని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ నాయకుడు బొడ్డుపల్లి శ్రీనివాసరావు కోరారు..

## కూటమి ప్రభుత్వం తెదేపా పాలనతో

# విజయవాడలో భగ్గుమన్న వైసిపి

- పశ్చిమ క్లస్టర్ 1లో వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం
- కూటమి మేనిఫెస్టో కాగితాలను తగలబెట్టి వైసిపి భారీ నిరసన..
- చంద్రబాబు 'వెన్నుపోటు' పాలనపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి వెలంపల్లి
- చంద్రబాబు అంటేనే మోసం.. మోసం అంటేనే చంద్రబాబు" - వెలంపల్లి
- కూటమి ప్రభుత్వం మహిళలను గోరంగా వంచించింది - వెలంపల్లి
- ఆంధ్రాలోనే ఏం పీకలేను అన్న పవన్ కళ్యాణ్ లాంటి డిప్యూటీ సీఎం మనకు అవసరమా? - వెలంపల్లి




**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, ఎన్నికల ముందు ఇచ్చిన తప్పుడు హామీలతో ప్రజలను వంచించినందుకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో క్లస్టర్ 1లో "వెన్నుపోటుకు రెండేళ్లు" భారీ నిరసన కార్యక్రమం గురువారం స్థానిక పెజ్జోనిపేట పప్పుల మిల్లు సెంటర్ లో క్లస్టర్ ఇంచార్జ్ వాసా ఆదినారాయణ బాబు మరియు స్థానిక డివిజన్ అధ్యక్షులు మదిరి స్వామి వివేకానంద ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని 2024 కూటమి ప్రభుత్వ మేనిఫెస్టో కాగితాలను పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక అబద్ధపు హామీలను ఇచ్చి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కంటే ఎక్కువ పథకాలు అందిస్తామని నమ్మించి చంద్రబాబు నాయుడు గద్దెనెక్కారని, అధికారం లోకి వచ్చాక ఆంధ్ర రాష్ట్ర ప్రజల వీపున వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం మహిళలను పూర్తిగా మోసం చేసిందని దుయ్యబట్టారు. 'ఆడబిడ్డ నిధి' పథకం ఊసే లేదని, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీని అరాకొరగా మార్చేశారని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి, మొత్తం




16 కేటగిరీలలో కేవలం 5 కేటగిరీలకే పరిమితం చేసి మహిళలందరినీ వంచించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు ఇస్తామని, లేదంటే నిరుద్యోగ భృతి కల్పిస్తామని నిరుద్యోగ యువతను కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. అలాగే 50 ఏళ్లు దాటిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు పెన్షన్లు ఇస్తామన్న హామీని కూడా గాలికొదిలేశారని ఎద్దేవా చేశారు. ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అప్పుల భారం పెరిగిందే తప్ప, ప్రజలకు చేకూరిన లబ్ధి ఏమీ లేదని, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా సక్రమంగా అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. "చంద్రబాబు అంటేనే మోసం.. మోసం అంటేనే చంద్రబాబు" అనేలా ఈ పాలన సాగుతోందని విమర్శించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత రాష్ట్రాన్ని ఉద్ధరించడం మానేసి పక్క రాష్ట్రాల చుట్టూ తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. 'ఆంధ్రలోనే ఏం పీకలేను, తెలంగాణకు వచ్చి ఏం పీకుతాను' అని పవన్ కళ్యాణ్ స్వయంగా వ్యాఖ్యానించడాన్ని ప్రస్తావిస్తూ, ఇలాంటి ఉపముఖ్యమంత్రి మన రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు. 12 ఏళ్ల క్రితం పార్టీ పెట్టి, సొంత జెండాను కాకుండా పక్క పార్టీ జెండాలను మోయడమే పవన్ కళ్యాణ్ పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపునందుకుని కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు ప్రజల పక్షాన నిలబడి నిరంతర పోరాటాలు చేస్తామని, ఈ నిరసన కార్యక్రమాలను రేపు 12వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా విజయవంతం చేస్తామని వెలంపల్లి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ఎండి రుహుల్లా, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఆసిఫ్, మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ కార్పొరేటర్లు బండి పుణ్యశీల, శిరంశెట్టి పూర్ణచంద్రరావు, యలకల చలపతిరావు, యరడ్ల ఆంజనేయ రెడ్డి, పడిగపాటి చైతన్య రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా సాధికారత చట్ట సభలలో మహిళా రిజర్వేషన్ అమలుతోనే సాధ్యం!..ఎన్ఎఫ్ఐడబ్ల్యూ

**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత జాతీయ మహిళా సమాఖ్య 72 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భముగా ఈ రోజు స్థానిక దాసరి భవన్ వద్ద ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకురాలు కొరగంజి దుర్గాంబ పతాకావిష్కరణ చేశారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ ఈ సందర్భముగా మాట్లాడుతూ మహిళలకు హక్కుల కోసం ఏర్పడి మహిళా సాధికారత చట్టసభలలో మహిళలకు ప్రాతినిధ్యం దక్కినప్పుడే సాధ్యం అవుతుందని నమ్మి మహిళా హక్కులు చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్విరామంగా పోరాటాలు నిర్వహిస్తున్న క్రమంలో అనేక మహిళా హక్కులు,అనేక మహిళా భద్రతా చట్టాలు సాధించిన ఘన చరిత్ర కలిగిన భారతీయ జాతీయ మహిళా సమాఖ్య 72 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భములుగా మహిళా సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియాజేశారు. భారత జాతీయ మహిళా సమాఖ్య అనేక పోరాటాల ఫలితంగా చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కలిపిస్తూ 2023 లోనే దేశ పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టడం దానికి మెజారిటీ సభ్యులు తమ ఆమోదం తెలిపినప్పటికీ కేంద్ర ప్రభుత్వం దాన్ని చట్ట రూపంలో మార్చడంలో పూర్తిగా విఫలమై ఇప్పుడు కొత్తగా 2026 లో దేశ జనగణన- నియోజక వర్గాల పునర్విభజనకు ముడి పెడుతూ మళ్ళీ మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకురావడం ఎంతవరకు సమంజసం



అని ప్రశించారు? కేంద్ర ప్రభుత్వానికి మహిళా రిజర్వేషన్ ల పై ఏ మాత్రం చిత్త శుద్ధి ఉన్న బేషరతుగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్స్ కల్పించేందుకు చట్టం తీసుకురావాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సిహెచ్.దుర్గాకోటేశ్వరరావు, నగర నాయకులు డి.రమణమ్మ,డి. సీతా రావమ్మ,నిలాపు భాగ్యలక్ష్మి, డి.పుష్పవతి,అండిమాని నాగమణి,చింతాడ పార్వతి, బి.శాంత,ఆర్.అనసూయ, సీహెచ్అనిత,జి.మణి, కుమారీ, వెళంగిని రాణి, గుణసుందరి, కళ్యాణి మురళి సాయి మణి,నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో డీ ఎస్సి2025 ఉపాధ్యాయులు నియామకం పై శ్వేతపత్రం విడుదల చేయాలి

**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ లో డీఎస్సీ 2025 ఉపాధ్యాయ పోస్టుల నియామకంలో అవకతవకలు జరిగాయి అన్న ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆంధ్రప్రదేశ్ శాఖ డిమాండ్ చేస్తుంది . గత పది రోజులుగా కొంతమంది డీఎస్సీ పరీక్ష వ్రాసిన అభ్యర్థులు తమకు ఉపాధ్యాయ పోస్టుల నియామకంలో అన్యాయం జరిగిందని, నియామకలలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించలేదని, మెరిట్ విద్యార్థుల కు అన్యాయం జరిగిందని ఆందోళన చేస్తున్న విషయంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మరియు సంబంధిత అధికారులు కలిసి వివరణ ఇవ్వాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. ఈ విషయం పై ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి యాగంటి వెంకట గోపి మాటాడుతూ గత వైఎస్ జగన్ నేతృత్వం లోని ప్రభుత్వం ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయలేదని దాదాపు 9 సంవత్సరాలు తర్వాత కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారీగా చేపట్టిన 16వేల టీచర్ పోస్టులు భర్తీ తో నిరుద్యోగులు ఆనందపడుతున్న సమయంలో కొంతమంది డీఎస్సీ వ్రాసిన అభ్యర్థులు తమకు టీచర్ల నియామకంలో అన్యాయం జరిగిందని. ముఖ్యంగా స్పోర్ట్స్ కోటాల్లో 423 గాను 382



టీచర్లు భర్తీ నియామకాల్లో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించలేదని, మెరిట్ కి అన్యాయం జరిగిందని ఈ విషయంపై మేము కోర్టులో కేసులు వేసామని, రిజర్వేషన్లు పాటించలేదని జాతీయ ఎస్సీ,ఎస్టి కమిషన్ కు ఫిర్యాదు చేశామని ఆరోపిస్తూ ఆందోళనకు దిగడం గమనార్హం. దీనిపై నిజాలు నెగ్గు తేల్చాల్సిన బాధ్యత రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి ఎంతైనా ఉందని ఏబీవీపీ భావిస్తున్నది . ఇదే సమయంలో ఎటువంటి రాజకీయాల వత్తిడులు, ప్రలోబాలకు తావు లేకుండా రాబోయే ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో కూడా పారదర్శంగా వ్యవహరించే విధంగా ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి. ఉపాధ్యాయలో నియామకం పై వచ్చే ఆరోపణలును గురించి నిజాలను తెలుసుకునేందుకు గాను అవసరమైన పక్షంలో సింగిల్ జడ్జి జడ్జిచే న్యాయ విచారణ కమిషన్ ఏర్పాటు చేసి అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. అదే విధంగా విచారణలో తప్పు జరిగిందని తేలితే విద్యా శాఖ మంత్రి భాధ్యత వహించాలని కోరారు.అంతేకాకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేస్తే, అటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏ బి వి పి ఈ సందర్భంగా డిమాండ్ చేస్తోందాని వెంకట గోపి అన్నారు.

## నవజాత శిశువు అత్యవసర వైద్యం కోసం ఎల్ ఓ సీ అందజేత.




**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఎల్ ఓ సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను గురువారం ఎన్డీఏ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్, కూటమి నేతలతో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందజేశారు.. 51 వ డివిజన్ కు చెందిన అనంత లక్ష్మి (21) ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శిశువుకు జన్మనిచ్చింది ప్రతికూల గర్భధారణ వలన శిశువు అత్యవసర వైద్యం కోసం ఎన్డీఏ కార్యాలయంలో ఎల్ ఓ సీ కొరకు దరఖాస్తు చేశారు.. మంజూరైన రూ 6 లక్షల 18 వేల ఎల్ ఓ సీ ను కూటమినేతలతో కలిసి అందజేశారు..త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేయడంతో బాధితురాలి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా చౌదరి కు కృతజ్ఞతలు తెలిపారు ..కూటమి నేతలు బొడ్డుపల్లి శ్రీనివాసరావు, బొల్లేపల్లి కోటేశ్వరరావు, ఏలూరు సాయి శరత్, దుర్వేసుల హుస్సేన్, డాక్టర్ హనుమంతరావు, పోలవరపు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు..

## కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ రూటే సపరేటు

**ఏసీ కార్లు వదిలేసి మండుటెండలో సైకిల్ పై ప్రయాణం**

**ఇంధన పొదుపు బాటలో సైకిల్ పై సహకార సంఘాల పర్యటన**






**విజయవాడ పశ్చిమజూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో, ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే సంకల్పంతో కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు పిలుపు మేరకు కృష్ణా మిల్క్ యూనియన్ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమానికి ప్రేరణగా నిలిచిన ఛైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు ఇప్పటికే ఆచరణ ద్వారా ఆదర్శంగా నిలిచారు. గత నెల 18 న సైకిల్‌పై పాడి సహకార సంఘాలను సందర్శిస్తూ రైతులతో ప్రత్యక్షంగా సమావేశమై వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. అనంతరం 19 న విజయవాడ నగరంలోని పాల బూత్‌లను సందర్శించి ఏజెంట్స్ మరియు వినియోగదారులతో ముఖాముఖి నిర్వహిస్తూ సేవల నాణ్యతపై అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమాల ద్వారా పాడి రైతులు, సేల్స్ ఏజెంట్స్ మరియు వినియోగదారులలో ఇంధన పొదుపు పై అవగాహన కల్పించారు. ఛైర్మన్ ఈ కార్యక్రమాల స్ఫూర్తి గా కృష్ణా మిల్క్ యూనియన్ సేల్స్ సిబ్బంది ప్రతి సోమవారం సైకిళ్లపై క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేపడుతున్నారు. అదే విధంగా విజయవాడ మరియు వీరవల్లి ఫ్యాక్టరీల అధికారులు, సిబ్బంది ప్రతి గురువారం సైకిళ్లు, నడక మరియు ప్రజా రవాణాను ప్రోత్సహిస్తూ విధులకు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మూడవ వారంలో, గురువారం ఉదయం విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ అడ్మిన్ కార్యాలయం మరియు ఫ్యాక్టరీలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది తమ వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి సైకిళ్లు, నడక మరియు ప్రజా రవాణా ద్వారా విధులకు హాజరయ్యారు. అలాగే వీరవల్లి ఫ్యాక్టరీలో విధులు నిర్వహించే సిబ్బంది కూడా వ్యక్తిగత వాహనాలను వినియోగించకుండా విధులకు హాజరై ఇంధన పొదుపు పట్ల తమ బాధ్యతను చాటిచెప్పారు. దేశ అభివృద్ధికి ఇంధన భద్రత ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమనే సందేశాన్ని ఈ కార్యక్రమం స్పష్టంగా తెలియజేస్తోంది. ఇంధన వినియోగాన్ని తగ్గించడం ద్వారా దేశ సంపదను ఆదా చేయడమే కాకుండా, కార్బన్ ఉద్గారాలను తగ్గించి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చనే అవగాహనను కల్పిస్తోంది.

## ప్రజారోగ్య సేవలు, పారిశుద్ధ్య నిర్వహణ, వర్షాకాల సన్నద్ధతపై సమగ్ర సమీక్ష

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**




**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలోని నూతన భవనంలో గల సమావేశ మందిరంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు ఆధ్వర్యంలో ప్రజారోగ్య శాఖ అధికారులతో, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని తమ ఛాంబర్ నుండి కమిషనర్ ధ్యానచంద్ర వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొని ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం మరియు వర్షాకాల సన్నద్ధతకు సంబంధించిన పలు అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో నగర పారిశుద్ధ్య నిర్వహణ, శానిటేషన్ కార్యకలాపాలు, మానవ వనరుల వినియోగం, పారిశుద్ధ్య వాహనాల పనితీరు, డోర్-టు-డోర్ చెత్త సేకరణకు సంబంధించిన మైక్రో పాకెట్ మ్యాపింగ్, లాజిస్టిక్ మ్యాపింగ్, చెత్త ఉత్పత్తి మరియు సేకరణ వ్యవస్థ, లోడర్ పాయింట్లు, కాంపాక్టర్ బిన్ల నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రతి వార్డు పరిధిలో పారిశుద్ధ్య సేవలు సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలోని ప్రధాన, ఉప కాలువల పూడికతీత పనుల పురోగతిని సమీక్షించారు. వర్షపు నీరు నిల్వ కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, మాన్సూన్ యాక్షన్ ప్లాన్‌ను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన యంత్రాంగం, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించారు. అలాగే నగరంలోని గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ల పనితీరు, ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2026 అమలు స్థితి, చెత్త సేకరణ మరియు తరలింపు ప్రక్రియలను సమీక్షించారు. వ్యర్థాల నిర్వహణలో శాస్త్రీయ విధానాలను అనుసరిస్తూ నగర పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. వెక్టర్ బోర్న్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ కింద చేపడుతున్న దోమల నివారణ చర్యలు, యాంటీ లార్వా ఆపరేషన్లు, ఫాగింగ్ కార్యక్రమాలు, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై కూడా సమీక్ష నిర్వహించారు. ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. పశువైద్య విభాగం నిర్వహిస్తున్న కార్యకలాపాలు, వీధి జంతువుల నియంత్రణ, ప్రజారోగ్య పరిరక్షణకు సంబంధించిన చర్యలపై కూడా చర్చించారు. నగరంలో ప్రజారోగ్య ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ గోపాల నాయక్, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు, పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పై తెలంగాణ నాయకుల వైఖరి గర్హనీయం

**సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్**

**విజయవాడ పశ్చిమ జూన్ 4: (వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై తెలంగాణకు చెందిన కొంతమంది నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు గర్హనీయమని సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ ప్రాంత ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలాగా వ్యవహరిస్తున్న కొంతమంది నాయకుల తీరు సిగ్గుచేటని ఆయన విమర్శించారు.ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ప్రజా ప్రతినిధులపై"నాలుక కోస్తాం"వంటి దారుణమైన బెదిరింపులకు దిగడం సంస్కారవంతులైన రాజకీయ నాయకులకు తగదన్నారు. ప్రజాస్వామ్యంలో అభిప్రాయ భేదాలు ఉండటం సహజమని ,కానీ వ్యక్తిగత దూషణలు,శారీరక దాడుల హెచ్చరికలు అరాచకత్వానికి దారి తీస్తాయని ఆకుల శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నది ప్రజల ఆత్మగౌరవం అభివృద్ధి కోసం గానీ పక్క రాష్ట్రాల ప్రజలను ద్వేషించడానికి కాదని ఇతర రాజకీయ నాయకులు గుర్తించడం మంచిదని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ లేదా ఇతర రాజకీయ నాయకులు ఏ రాష్ట్రంలోనైనా రాజకీయ కార్యకలాపాలు నిర్వహించడం దేశ రాజ్యాంగం కల్పించిన హక్కు అని,దీన్ని ప్రాంతీయ ఉన్మాదంతో చూడటం,సెటిలర్ల మనోభావాలను దెబ్బతీయడం ఏమాత్రం సమర్థనీయం కాదనీ ఆయన పేర్కొన్నారు.రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సోదరభావంతో మెలగాల్సిన తరుణంలో, నాయకులు తమ బాధ్యతను గుర్తించాలన్నారు. రాష్ట్ర విభజన జరిగి పన్నెండేళ్లు గడిచాక,మళ్ళీ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి ఓటు బ్యాంకు రాజకీయాలు



చేయడం ప్రజలు గమనిస్తున్నారని, నాయకులు తమ పరిధిని దాటి చేసే ఇటువంటి వికృత చేష్టలు సమాజంలో అశాంతిని రేకెత్తిస్తాయనీ కాబట్టి నాయకులందరూ సంయమనం పాటించి, అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆకుల శ్రీనివాస్ హితవు పలికారు. రాజకీయాలు అంటే ప్రజల సమస్యల పరిష్కారం కావాలే తప్ప, ప్రాంతీయ విద్వేషాలను పెంచి పోషించడం కాదని గుర్తించాలన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో ప్రతి రాజకీయ నాయకుడు బాధ్యతగా వ్యవహరించాలనీ ఆకుల శ్రీనివాస్ కోరారు.

## తల్లి మందలింపుతో అలిగి వెళ్లిన బాలిక

**కుటుంబ సభ్యులకు అప్పగించిన ఎస్సై జిలాని**



**అనుమసముద్రంపేట జూన్ 04 (వార్తాప్రభ)** ఏఎస్‌పేట మండల కేంద్రంలో నివసిస్తున్న ఓ కుటుంబానికి చెందిన ఆయుష అనే బాలిక తల్లి మందలించడంతో ఇంటి నుంచి వెళ్లిపోయింది.వరంగల్‌కు చెందిన ఈ కుటుంబం జీవనోపాధి కోసం ఏఎస్‌పేటలో ఉంటోంది.బాలిక కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఎస్సై జిలానీకి ఫిర్యాదు చేశారు.వెంటనే స్పందించిన ఎస్సై తన సిబ్బందితో గాలింపు చేపట్టి బాలికను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు.అనంతరం ఆమెను తల్లి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు.తమ కుమార్తెను సురక్షితంగా అప్పగించిన ఎస్సై జిలానీ పోలీసు సిబ్బందికి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం.

**అభివృద్ధి పనుల్లో వేగంతో పాటు నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడ వద్దు - ఎమ్మెల్యే యార్లగడ్డ**



**గన్నవరం ,జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గన్నవరం నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గురువారం విజయవాడలోని తన కార్యాలయంలో వివిధ ఇంజినీరింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న పనులు, కొత్తగా చేపట్టాల్సిన పనులను శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రహదారులు, డ్రైనేజీలు, ప్రభుత్వ భవనాల నిర్మాణాల సంబంధించిన పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావులేకుండా పనుల వేగం పెంచాలని, అదే సమయంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించాలని సూచించారు.

## నూతన మందిర ప్రతిష్ఠా మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే



**వత్సవాయి జూన్ 4 (వార్తప్రభ)** మండలం, వేములనర్వ గ్రామంలో నిర్వహించిన సి.ఎస్.ఐ. చర్చి నూతన మందిర ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులు, విశ్వాసులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం నూతనంగా నిర్మించిన ప్రార్థనా మందిరాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే , ఈ పవిత్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన చర్చి పెద్దలను, నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ గారు మాట్లాడుతూ ప్రార్థనా మందిరాలు సమాజంలో శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం మరియు ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రజలందరూ మత సామరస్యంతో జీవిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు,డీసీ కెనాల్ చైర్మన్ చిట్టూరి సుభాష్, జనార్ధన్, ఇనుపనూర్తి వీరయ్య, పెంటేల శ్రీనివాసరావు మరియు సీఎస్ఐ చర్చి పాస్టర్లు, సంఘ పెద్దలు, విశ్వాసులు, నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ఆవిష్కరణ





**ఆత్మకూరు జూన్ 4 ( వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత 2024 జరిగిన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. మర్రిపాడులోని వైఎస్సార్సీపీ పార్టీ క్యాంపు కార్యాలయంలో గురువారం వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ చెన్ను వెంకటేశ్వర్లు రెడ్డి మాజీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి మండల యువజన అధ్యక్షుడు చంద్ర నారాయణస్వామి కే.ప్రతాప్ రెడ్డి ఎంపీటీసీ హజరత్ రెడ్డి తదితరులు మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా ప్రజలను నిరాశపరిచిందని విమర్శించారు. సంపద సృష్టిస్తామని చెప్పి ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ఒక్క పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో నవరత్నాలు విద్య వైద్యం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలయ్యాయని పేర్కొన్నారు. గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా లక్షలాది కుటుంబాలకు సేవలు అందించడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని తెలిపారు.రాష్ట్రంలో ప్రస్తుతం విధ్వంసకర పాలన కొనసాగుతోందని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హయాంలో ఐదేళ్లపాటు సంక్షేమ అభివృద్ధి పాలన సాగిందని అన్నారు. జూన్ 4 నుంచి 12వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న కార్యక్రమాల ద్వారా కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనకు ప్రస్తుత ప్రభుత్వ పాలనకు మధ్య ఉన్న తేడాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు. అనంతరం నాయకులు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ హామీలకు సంబంధించిన కరపత్రాలను దహనం చేసి ఆందోళన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కే.కొండారెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ పొంగూరు సుధాకర్ విద్యార్థి విభాగ అధ్యక్షులు బొర్రా విష్ణు గంగినేని.విజయ్ కుమార్ రామనాయుడుపల్లి సర్పంచ్ పెదరాయుడు సీనియర్ నాయకులు రఘురామ్ రామ్మోహన్ రెడ్డి మండల సోషల్ మీడియా వింగ్ నాయకుడు పరిమి వెంగళరావు చెన్ను కృష్ణారెడ్డి రామకృష్ణా రెడ్డి వెంగల్ రెడ్డి మండేది ఓబుల్ రెడ్డి,ఒంగోలు బాలకృష్ణారెడ్డి రామచంద్రారెడ్డి ముసలారెడ్డి యడవల్లి కృష్ణ షేక్ ఖాన్ సావలి పంగులూరి వెంకటేశ్వర్లు కత్తి.పద్మారావు మండల బీసీ అధ్యక్షుడు జి.నాగరాజు యాదవ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమం

**విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జూన్ 5, (నేడు శుక్రవారం) ఉదయం కృష్ణలంకలోని ఏపీఎస్ఆర్ఎం స్కూల్ ప్రాంగణం, దేవి నగర్, కొత్తపేట లో మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు గురువారం కార్యక్రమ స్థలాన్ని కమిషనర్, అధికారులతో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా సమీక్షించిన సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఎక్కువ సంఖ్యలో మొక్కలు నాటి నగరంలో హరిత వాతావరణాన్ని పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పర్యావరణ ప్రేమికులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా సమన్వయం చేయాలని ఆదేశించారు.అదేవిధంగా నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, మొక్కలు పెరిగే వరకు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమానికి హాజరయ్యే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, వేదిక, కూర్చునే ఏర్పాట్లు తదితర మౌలిక సదుపాయాలను సమకూర్చాలని ఆదేశించారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన మరియు పచ్చని వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కమిషనర్ ధ్యానచంద్ర పిలుపునిచ్చారు.ఈ పర్యటనలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ కే షమ్మీ, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు,డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, ఇన్చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామారావు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ డాక్టర్ గోపాల నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన 8 కుటుంబాలు



**వత్సవాయి జూన్ 4 (వార్తప్రభ)** మండలం, వేములనర్వ గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తమ కుటుంబ సభ్యులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు.గ్రామానికి చెందిన వాసిరెడ్డి సుధాకర్, వాసిరెడ్డి నిర్మల, పొన్నెకంటి శ్రీను, చల్ల తిరపయ్య, కమతం అగస్టీన్, కమతం రాములు, కమతం సెల్వరాజు, చల్ల గురువులు తదితరులు తమ కుటుంబాలతో కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు.దాములూరు మేజర్ డీసీ చైర్మన్ చిట్టూరి సుభాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది సభ్యులు ఎమ్మెల్యే మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సమక్షంలో పార్టీలో చేరగా, ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం గ్రామానికి చెందిన కమతం మరియమ్మ కి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మంజూరైన రూ.25,900 చెక్కును ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.అనంతరం ఇటీవలె గ్రామానికి చెందిన రాచబంటి వెంకటేశ్వర్లు కాలు ఫ్రాక్చర్ అయింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వారి గృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై అనేక మంది ప్రజలు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని తెలిపారు. స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ, దీపం, తల్లికి వందనం వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు.అలాగే వేములనర్వ గ్రామంలో గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో సీసీ రోడ్లు, చెరువు అభివృద్ధి, డొంక రోడ్ల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, గ్రామాభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఇనపనూర్తి వీరయ్య, డబ్బాకుపల్లి సొసైటీ చైర్మన్ పెంటేల శ్రీనివాసరావు, గ్రామ మాజీ నీటి సంఘం అధ్యక్షుడు తాళ్లూరి జనార్ధన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ అందజేత...



**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన ఎల్ ఓ సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను గురువారం ఎన్డీఏ కార్యాలయంలో టీడీపీ మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్ తో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందజేశారు.41 వ డివిజన్ దర్గా ప్రాంతానికి చెందిన అబ్దుల్ సఫియా బేగం(76) మధుమేహానికి గురవడంతో కాలికి ఇన్ఫెక్షన్ సోకి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెకు మెరుగైన వైద్యం చేయాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 1 లక్ష 78 వేల ఎల్ ఓ సీ ను అందజేశారు..త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేయడంతో బాధితురాలి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా కు కృతజ్ఞతలు తెలిపారు.. జనసేన నేతలు భార్గవ్, రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

## విద్యుత్ మీటర్ నుండి మంటలు





**ఆత్మకూరు జూన్ 4( వార్తాప్రభ)** ఆత్మకూరు హిల్ రోడ్ లో ఉండే విజయలక్ష్మి అనే మహిళ బాడుగకు ఉండే ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో ఉన్న విద్యుత్ మీటర్ కు మంటలు వ్యాపించాయి. మీటర్ల నుండి ఒక్కసారిగా మంటలు రావడంతో ఇంట్లో ఉండేవారు భయంతో కేకలు వేస్తూ బయటకు పరుగులు తీశారు.సమయానికి సమీపంలో ఉన్న జర్నలిస్టు షూకూర్ పట్టణ విద్యుత్ శాఖ ఏఈ జమీల బేగం కు సమాచారం ఇవ్వడంతో వెంటనే విద్యుత్ సిబ్బందిని పంపగా వారు విద్యుత్ నిలిపివేసి పరిస్థితిని సరి చేశారు.మీటర్ నుండి మంటలు రావడంతో ఇంట్లో సామాన్లు కాలిపోతాయని గృహస్తులు ఆందోళనలు గురయ్యారు..పక్కన ఉండే ఇళ్లల్లో వారు వారి ఇంట్లో విద్యుత్ పరికరాల విద్యుత్ సరఫరా ఆఫ్ చేశారు.భారీ ప్రమాదం జరగకుండా పరిస్థితి చక్కబడడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు జగ్గయ్యపేట మండల స్థాయిలో నిరసన



**జగ్గయ్యపేట జూన్ 4 (వార్తప్రభ)**మండలం చిల్లకల్లు గ్రామంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు సూచన మేరకు జగ్గయ్యపేట మండల స్థాయిలో చంద్రబాబు వెన్నుపోటు కి రెండేళ్లు గడిచిన సందర్భంగా ఇచ్చిన హామీలు అమలపై ప్రజలకు పొడిచిన వెన్నుపోటుకు నిరసనగా గురువారం చిల్లకల్లు ఎస్సీ కాలనీ వైఎస్ఆర్ విగ్రహం నుంచి జగ్గయ్యపేట మండల పరిషత్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు ఆధ్వర్యంలో మండల నాయకులు ప్రజలు కార్యకర్తలతో కలిసి నిర్వహించడం జరిగింది.మండల పరిషత్ కార్యాలయం నందు మండల ఇన్చార్జ్ ఎంపీడీవో కి వినతిపత్రాలు రూపంలో అమలు చేయాలని అందజేయడం జరిగింది.మోసపూరిత హామీలతో ఇచ్చిన బాండ్ పేపర్లను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు.వైసిపి ప్రభుత్వం లో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామంటూ మోసపూరిత మాటలతో గద్దెనెక్కిన చంద్రబాబు ప్రభుత్వం.రైతు భరోసా, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి ఇస్తానని మాటల చెప్పి ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం.సూపర్ సిక్స్ పథకాలు అమలు అంటూ ఎన్నికల హామీలులో చెప్పిన చంద్రబాబు గద్దెనెక్కాక మాట మరిచారన్నారు.కరోనా కష్టకాలంలో వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలో వేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి ది అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి రూ. 10వేల జరిమానా

**కదిరి జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కదిరి మండలం మల్లయ్య గారిపల్లికి చెందిన బూదిలి నర్సింహారెడ్డికి రూ. 10 వేల జరిమానా విధించినట్లు సీఐ నారాయణరెడ్డి తెలిపారు. గురువారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నప్పుడు, మద్యం సేవించి వాహనం నడుపుతూ ఆయన పట్టుబడ్డారు. ఆయనపై కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా, కోర్టు ఈ జరిమానా విధించింది. ఈ సంఘటన వాహనదారులకు ఒక హెచ్చరికగా నిలుస్తుంది.

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కాదు.. 30 ఏళ్లు

## - మాజీ మంత్రి జోగి రమేష్



**ఇబ్రహీంపట్నం, జూన్ 4 (వార్తా ప్రభ ప్రతినిధి):** ముఖ్యమంత్రి చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కాదు 30 ఏళ్లు అయిందని మాజీ మంత్రి, వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ విమర్శించారు. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమాన్ని వైసీపీ శ్రేణులు గురువారం ఉదయం నిర్వహించారు. అనంతరం ఆయన నివాసంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జోగి మాట్లాడుతూ 1996లో ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడవడంతో మొదలైన చంద్రబాబు ప్రస్థానం నేటికీ కొనసాగుతుందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను మరచి అన్ని వర్గాల ప్రజలను వెన్నుపోటు పొడిచిన వ్యక్తి చంద్రబాబు అని దుయ్యబట్టారు. కూటమి పాలనలో ఏ ఒక్క పంటకూ గిట్టుబాటు ధర లభించలేదని, సామాన్యులు అవస్థలు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఆయనను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన వైసీపీ శ్రేణులు.. కూటమి ప్రభుత్వ మేనిఫెస్టో ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు గట్టువెనుక వైసీపీ నాయకులు నిరసన



**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చంద్ర బాబు మరియు కూటమి ప్రభుత్వం ఏర్పాటు రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం వెన్నుపోటుకు రెండేళ్లు అనే నిరసన కార్యక్రమం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు సారధ్యంలో క్లస్టర్ 40 41 42 43 45 క్లస్టర్ పరిధిలో భవానిపురం కబేల సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో సూపర్ సిక్స్ హామీలు వెంటనే అమలు చేయాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది అలాగే అమరావతి భూముల దోపిడి మరియు విద్యా దీవెన విద్యా వసతి రైతు భరోసా ఇలా మొదలు కార్యక్రమాలు అన్నిటినీ కూడా ప్రభుత్వం తుంగలో తొక్కి కేవలం అమరావతి (గ్రాఫిక్స్) లోనే ప్రభుత్వం నడుపుతుందని నిరసనలో నినాదాలు చేశారు. ఇప్పటికైనా సరే మీరు ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల సూపర్ సిక్స్ ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ప్రజలందరూ కూడా మీరిచ్చిన హామీలన్నిటిని కూడా పెడచెవి పెట్టారని చెప్పేసి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఎన్నికల్లో మీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని చెప్పి తెలియజేస్తూ క్లస్టర్ పరిధిలో ఉన్న 40 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యరాడ్ల ఆంజనేయ రెడ్డి 41వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ ఇర్ఫాన్, పశ్చిమ నియోజకవర్గం క్లస్టర్ 3 ఇంచార్జ్ కేసరి కృష్ణారెడ్డి,40 డివిజన్ అధ్యక్షులు రమణయ్య, 41డివిజన్ అధ్యక్షులు ఎస్కే ఇషాక్ ,43వ డివిజన్ అధ్యక్షులు కంది శ్రీనివాస్ రెడ్డి 45వ డివిజన్ అధ్యక్షులు సరగడ శంకర్ రెడ్డి మరియు వివిధ హోదాలలో ఉన్న నాయకులు,కార్యకర్తలు , అభిమానులు అందరూ పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక

## పోరుమల్లలో ప్రత్యేక గ్రామసభ

**జగిత్యాల/మేడిపల్లి జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి) :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి మండలంలోని పోరుమల్ల గ్రామంలో ప్రత్యేక గ్రామసభలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామసభలో వర్షాకాల ముందస్తు చర్యలు, ఘన వ్యర్థాల నిర్వహణ మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, జల సంరక్షణ, వన మహోత్సవం, సురక్షిత తాగునీరు, వ్యవసాయ రంగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళా సంరక్షణ, "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఘన వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. మహిళల భద్రత, రోడ్డు భద్రత అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో సురక్షితమైన తాగునీటి సరఫరా కోసం అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రానున్న వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు వినియోగిస్తూ వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, నీటి వనరులను సంరక్షిస్తూ ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు.

# ఘనంగా మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు జన్మదిన వేడుకలు





**కూకట్ పల్లి, జూన్ 4(వార్తాప్రభ):** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు జన్మదిన వేడుకలు గురువారం వృద్ధి బ్యాంక్వెట్ హాల్ లో జరిగాయి. కూకట్ పల్లి మాజీ కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ ,గొట్టుముకుల వెంగళరావు,మందాడి శ్రీనివాసరావు,తూము శ్రవణ్ కుమార్,ఆవుల రవీందర్ రెడ్డి, నవత రెడ్డి, సాయిబాబా, ముద్దాపురం నరసింహ యాదవ్, కూకట్ పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా, గౌసుద్దీన్,మరియు స్థానిక నాయకులతో కలసి కేక్ కట్ చేసిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు. ఈ సందర్భంగా రంగారావు నాకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ కార్పొరేటర్లకు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు, మహిళ నాయకురాలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టుముకుల పెద్ద భాస్కర్ రావు,భద్రయ్య, ఆంజనేయులు,లక్ష్మీనారాయణ ,సంతోష్ ,ప్రభాకర్,తులసీరావు,ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# దుష్ప్రచారాలతో అభివృద్ధిని అడ్డుకోలేరు- ఎంపీ కేశినేని చిన్ని

## సోషల్ మీడియాలో నాని ఆరోపణలపై ఎంపీ చిన్ని ఘాటు స్పందన

## విజయవాడ అభివృద్ధి, ప్రజాసేవే తన లక్ష్యమని స్పష్టీకరణ

**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సోషల్ మీడియా వేదికగా తనపై, తన అనుచరులపై జరుగుతున్న దుష్ప్రచారంపై విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ఘాటుగా స్పందించారు. మాజీ ఎంపీ కేశినేని నాని చేస్తున్న పోస్టులు, వ్యాఖ్యల నేపథ్యంలో ఎంపీ చిన్ని సామాజిక మాధ్యమాల వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో కొందరు వ్యక్తులు తమ సమయాన్ని, శక్తిని పూర్తిగా పుకార్లు సృష్టించడంలో, ఇతరులను రెచ్చగొట్టడంలో, అసత్య ప్రచారాలను వ్యాప్తి చేయడంలోనే వెచ్చిస్తున్నారని వ్యాఖ్యానించారు. వాస్తవాలకు దూరంగా ఉండి ఒక అబద్ధాన్ని పదేపదే ప్రచారం చేయడం ద్వారా దానిని నిజమని నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమేనని, అయితే ఆధారాలు లేని ఆరోపణలు, వ్యక్తిగత దూషణలు, దుష్ప్రచారాలు రాజకీయ సంస్కృతికి మంచివి కావని అన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, నిజం ఏదో, అబద్ధం ఏదో గుర్తించే పరిణతి వారికి ఉందని పేర్కొన్నారు. తనపై జరుగుతున్న విమర్శలకు, ఆరోపణలకు మాటలతో సమాధానం చెప్పడం కంటే పనితో సమాధానం చెప్పడానికే తాను ప్రాధాన్యం ఇస్తానని ఎంపీ చిన్ని స్పష్టం చేశారు. తన జీవితాన్ని వివాదాల్లో గడపడం కంటే నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టడం, ప్రజలకు సేవ చేయడం, అభివృద్ధి ఫలితాలను అందించడం, విజయవాడను మరింత ముందుకు తీసుకెళ్లడం కోసం అంకితం చేశానని తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే తన బాధ్యతగా భావిస్తున్నానని, ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు తనకు మరింత బాధ్యతను గుర్తు చేస్తోందని అన్నారు. విజయవాడ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాల అమలు, మౌలిక వసతుల మెరుగుదల, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై నిరంతరం దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రతికూల ప్రచారాల వల్ల అభివృద్ధి ఆగిపోదని, ప్రజాసేవకు ఎలాంటి ఆటంకం కలగదని పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థులు ఎన్ని విమర్శలు చేసినా ప్రజల సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ విజయవాడను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కృషి కొనసాగిస్తానని వెల్లడించారు. దుష్ప్రచారాలు, వ్యక్తిగత విమర్శలు, రాజకీయ ఆరోపణల కంటే ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల, అభివృద్ధి కార్యక్రమాల అమలే ముఖ్యమని పేర్కొన్న ఎంపీ చిన్ని, తన పనితీరే అన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతుందని అన్నారు. ప్రజల ఆశీర్వాదం, సహకారంతో విజయవాడ అభివృద్ధి ప్రస్థానాన్ని మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. అభివృద్ధి, ప్రజాసేవ, ఫలితాల సాధనే తన రాజకీయ తత్వమని, వ్యక్తిగత విమర్శలకు ప్రతిస్పందిస్తూ సమయం వృథా చేసుకోబోనని ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు. ప్రజలకు ఉపయోగపడే పనుల ద్వారానే తనపై వచ్చే విమర్శలకు సమాధానం ఇస్తానని పేర్కొన్నారు.

# చారిత్రాత్మక ప్రజా విజయానికి రెండేళ్లు

- బెజవాడ చరిత్రలో కేశినేని చిన్ని విజయం ఒక నూతన అధ్యాయం
- విజయవాడ పార్లమెంట్లో కూటమి ప్రభుత్వ పెద్దదిక్కుగా కేశినేని చిన్ని
- దుర్మార్గ పాలనకు స్వస్తి చెప్పిన ప్రజానీకం
- కూటమి అభ్యర్థిగా చిన్ని గెలుపును గుర్తుచేసుకుంటూ సంబరాలు చేసుకున్న క్యాడర్
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్వచ్ఛంద్రా కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ బొర్ర రాధాకృష్ణ( గాంధీ) గ్రంథాలయ చైర్మన్ బేగ్, టిడిపి
- సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్ గొల్లపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్రా వాసు



**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ గురునానక్ కాలనీలోని ఎంపీ కేశినేని చిన్ని కార్యాలయంలో కూటమి ప్రభుత్వ అభ్యర్థిగా ఎంపీ కేశినేని చిన్ని విజయం సాధించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మరియు కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించిన తరుణంలో పార్టీ క్యాడర్ సంబరాలు నిర్వహించారు మొదటిగా పార్టీ నాయకులు క్యాడర్ అందరూ కలిసి ఎంపీ చిన్ని విజయం మరియు కూటమి విజయాన్ని గుర్తు చేసుకుంటూ కేకును కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దుర్మార్గుని కబంధహస్తాల నుండి రాష్ట్రం విడుదల పొంది రెండేళ్ల కాలం పూర్తయిందని కూటమి ప్రభుత్వ విజయానికి ప్రజలు ఘన స్వాగతం పలికారని అన్నారు. ప్రధాని మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ సహకారంతో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి పదంగా ముందుకు వెళుతుందని ఇంకా ఈ విజయాన్ని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు దుష్ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. వైసిపి సైకో విధానాల నుంచి రాష్ట్ర ప్రజలు విముక్తి పొందారని అన్నారు. వ్యక్తిగత కక్షలు వేధింపుల రాజకీయాలకు ప్రజలు స్వస్తి పలికారని అన్నారు వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వెనకబడిందని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకే కూటమికి ప్రజలంతా అండగా నిలిచారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఈ రాష్ట్రం సుపరిపాలన దిశగా అడుగులు వేస్తుందని అభివృద్ధి బాట పట్టిందని తెలిపారు. అమరావతి నిర్మాణంలో కూటమి ప్రభుత్వం సంకల్పం చాలా గొప్పదని రెండేళ్ల కాలంలో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని అభివృద్ధిని పరుగులు పెట్టించాలని తన పార్లమెంటులోని ఏడు నియోజకవర్గాలకు అవసరం అన్న ప్రతిసారి నిధులను అయితేనేమి కంపెనీలు అయితేనేమి రోడ్లు మరమ్మతులైతేనేమి ఆర్యూబీలైతేనేమి డ్రైనేజీ పనులు అయితేనేమి సాంస్కృతిక కళలు టూరిజం క్రీడలు ఇలా అనేక రకాలుగా విజయవాడ పార్లమెంట్లో అభివృద్ధిని పరుగులు పెట్టించడంలో ఎంపీ చిన్ని క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు. భవిష్యత్తులో మరొకసారి ఎంపీ చిన్ని, విజయవాడ పార్లమెంట్లో రాష్ట్రంలో కూటమి విజయం సాధించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నుపాటి గాంధీ , జాస్తి సాంబశివరావు తూమాటి ప్రేమ్ నాథ్, గొల్లపూడి గ్రామ టిడిపి అధ్యక్షులు నూతలపాటి నారద , షేక్ ఆషా,ఉషారాణి ప్రసాద్ , మాదిగని గురునాథం ఫతావుల్లా, కాకు మల్లికార్జున్ యాదవ్,నరసింహం చౌదరి పిళ్ళా శ్రీనివాసరావు, రాజేశ్వరరావు, వ్యాస్, సోలంకి రాజు, శిరీష గాంధీ, కిలారి చంద్రశేఖర్ ,మాధవి ,దళిత రత్న పరిసపోగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసోలేషన్ నుంచి..

# 11 మంది ఎబోలా పేషెంట్లు పరార్



ఆఫ్రికా ఖండంలోని కాంగోలో ఎబోలా వైరస్ విజృంభిస్తోంది. ఎబోలా సోకిన 11 మంది పేషెంట్లు ఐసోలేషన్ కేంద్రాల నుంచి పరారవడం ఆందోళనలు రేకెత్తించింది. మరోవైపు.. ఈ వ్యాధితో మృతిచెందిన వారిని ఖననం చేసే బృందంపై మూక దాడి జరిగింది. దక్షిణ కివులోని కటానా పట్టణంలో ఎబోలాతో చనిపోయిన వ్యక్తికి అంత్యక్రియలు చేస్తున్న బృందంపై కొందరు మూక దాడి చేశారు. దీంతో ఆ మృతదేహాన్ని అక్కడే వదిలేసి ఆ బృందం పారిపోయింది. దీంతో స్థానికులే అంత్యక్రియలు నిర్వహించాల్సి వచ్చింది. దీనివల్ల వైరస్ మరింత వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మరోవైపు.. ఇటూరిలో ఉన్న ఐసోలేషన్ కేంద్రాల నుంచి ఎబోలా రోగులు పారిపోయారు. అదే సమయంలో కొన్ని ప్రావిన్స్‌లలో సాయుధ మూకలు మానవతా సాయానికి ఆటంకం కలిగిస్తున్నాయి. దీంతో ఇక్కడి భద్రతా పరిస్థితులపై ఆందోళనలు నెలకొన్నాయి. కాంగో జాతీయ ప్రజారోగ్య సంస్థ నివేదిక ప్రకారం.. దేశంలో ఇప్పటివరకు 363 ఎబోలా కేసులు నమోదయ్యాయి. బుండి బుగ్యో వైరస్ కారణంగా 62 మంది మరణించారు. వ్యాధి సోకిన వారిని కను గొనడంలో కొంత మెరుగుదల కన్పించినట్లు అధికారులు తెలిపారు. ఉగాండాలో కూడా 15 కేసులు నిర్ధరణ కాగా.. ఒక మరణం సంభ వించింది. ఆఫ్రికా దేశాల్లో ఎబోలా కేసులు పెరుగుతుండటంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశాలు అప్రమత్తమయ్యాయి. ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులను స్క్రీనింగ్ చేస్తూ అప్రమత్తంగా వ్యవ హరిస్తున్నాయి.

# రెండు ట్రాక్టర్ల మధ్య నలిగిన వ్యక్తి తీవ్రగాయాలు



**వత్సవాయి జూన్ 4 (వార్తప్రభ)** గ్రామంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉట్ల అశోక్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదానికి కారణం అతివేగంగా వెళుతున్న రెండు ట్రాక్టర్లు ఢీకొని ప్రమాదానికి గురి అయింది అనంతరం డ్రైవర్లు అక్కడనుండి వెళ్ళినట్లు సమాచారం. అటుగా వెళుతున్న వ్యక్తి గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చి మరల108కి సమాచారం ఇవ్వగా గాయాలు తగిలిన వ్యక్తిని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి తీవ్రంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసు వారు కేసును దర్యాప్తు చేస్తున్నారు

# జక్కంపూడి కాలనీ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్న కొత్తపేట పోలీసులు

## నేరస్తుల గుండెల్లో గుబులు, గంజాయి స్మగ్లింగ్ కి ఇక చెక్

## పది రోజులు పాటుగా అర్ధరాత్రి వరకు ప్రత్యేక తనిఖీలు







**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అన్ని రకాల నేరాలకు చిరునామా గా మారిన జక్కంపూడి కాలనీ పై కొత్తపేట పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. నేరాలు నియంత్రణ మరియు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఉత్తర్వుల ప్రకారం , విజయవాడ పశ్చిమ జోన్ ఏడీసీపీ గుణ్ణం రామకృష్ణ పర్యవేక్షణలో, విజయవాడ సిటీ పశ్చిమ డివిజన్ ఏసిపి దుర్గారావు ఆధ్వర్యంలో, విజయవాడ సిటీ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కొండల రావు వారి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ లు, సిబ్బంది మరియు ఏ ఆర్ సిబ్బందితో కలిసి విజయవాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల వైయస్సార్ కాలనీ నందు బుధవారం రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో భాగంగా 173 వివిధ రకాల వాహనాలను తనిఖీ చేశారు. సరియైన రికార్డులు లేకుండా వాహనం నడుపుతున్న 29 మంది వాహనదారులకు ఈ చలానా ద్వారా ఫైన్ విధించారు. మద్యం తాగి వాహనం నడుపుతున్న ఐదుగురు వాహనదారులను అదుపులోకి తీసుకుని, వారి పైన మోటార్ వెహికల్ చట్టం ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. బహిరంగంగా మద్యం సేవిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొన్నారు. అలాగే రాత్రిపూట ఎటువంటి కారణం లేకుండా తిరుగుతున్న 37 మంది వ్యక్తులకు డ్రగ్ టెస్ట్ నిర్వహించగా అందులో ఇద్దరికీ పాజిటివ్ వచ్చినది. ఇలాంటి స్పెషల్ డ్రైవ్ ప్రతిరోజు రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు మరో పది రోజులపాటు వైయస్సార్ కాలనీ నందు నిర్వహించబడుతుందని పోలీసులు తెలిపారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఉచిత రక్త పరీక్షల కార్యక్రమం ప్రారంభం



**కామారెడ్డి,జూన్ 04:(వార్తా ప్రభ ప్రతినిధి))** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బిక్నూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా సంఘాల సభ్యుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత రక్త పరీక్షల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి రక్త పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించి, మహిళలకు నిర్వహిస్తున్న రక్త పరీక్షల తీరును పరిశీలించారు. ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించేందుకు ఇటువంటి పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రక్తహీనత వంటి సమస్యలను గుర్తించి తగిన చికిత్స పొందాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవీందర్, సర్పంచ్, గ్రంథాలయం చైర్మెన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, తహసీల్దార్, డిఆర్డిఓ దామోదర్ రెడ్డి, అడిషనల్ డిఆర్డిఓ విజయలక్ష్మి, మండల అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు



**గుడివాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** పట్టణం మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో సంకటహర చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. దేవస్థాన మండపంలో నిర్వహించిన ఈ హోమ పూజల్లో 150 మంది దంపతులు జంటలుగా పీటలపై కూర్చొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. లోక కళ్యాణార్థమై విశిష్టత కలిగిన శ్రీ సంకటహర చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయంలో లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నామని దేవస్థానం ధర్మకర్తల కమిటీ చైర్మన్ సాయన రాజేష్ తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ హోమ పూజల్లో దేవస్థానం ఈవో యార్లగడ్డ వాసు, ధర్మకర్తల కమిటీ సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మంత్రుల సమక్షంలో నాగిడి చెన్నకేశవరావుకు ఘన సత్కారం...



**కృత్తివెన్ను,జూన్ 4 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా పెనమలూరు లో జరిగిన తెలుగుదేశం పార్టీ జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. పెనమలూరు బోడె ప్రసాద్ నివాసంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశం అనంతరం పార్టీ విజయానికి కృషిచేసిన పలువురుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగాకృత్తివెన్ను టిడిపి మండల అధ్యక్షుడు నాగిడి చెన్నకేశవరావు ను మంత్రుల సమక్షంలో జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ దృశ్యాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా అధ్యక్షుడు గురుమూర్తి, ఎమ్మెల్యే బోడె ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, గోపు సత్యనారాయణ, బాబు రాజేంద్రప్రసాద్ తదితర ముఖ్య నేతలు, కార్యకర్తలు జిల్లా టిడిపి నాయకులు పాల్గొన్నారు....

# 10న చేపల చెరువు లీజు బహిరంగ వేలం

**గుడివాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా నందివాడ మండలం దండిగానపూడి గ్రామంలో శ్రీ ధర్మ చెరువులునకు చెందియున్న నందివాడ మండలం పెదవిరివాడ గ్రామంలో రీ సర్వే నంబర్ : 171 లో య : 01-91 సెంట్లు చేపలు చెరువు బహిరంగ వేలంలో లీజునకు ఇచ్చుటకు ది: 10-06-2026 బుధవారం ఉదయం 11 గంటలకు పెదవిరివాడ గ్రామంలో వేంచేసిఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం వద్ద 3 సంవత్సరాలు కాలపరిమితినకు బహిరంగ వేలంపాట డిపార్ట్మెంట్ అధికారుల సమక్షంలో జరుగునని కార్యనిర్వాహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి గలవారు రూ.॥ 10000/-లు ప్రథమ ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలెనని, అలాగే పాట షరతులు పాటకి ముందుగా చదివి వినిపించబడునని తెలియజేశారు.



శాఖ గ్రంథాలయం రాజేందర్ నగర్ నందు సమ్మర్ క్యాంపు లో భాగంగా గర్ల్స్ హై స్కూల్ రిటైర్ హెచ్ఎం డి .శ్యామ్ విద్యార్థినీ విద్యార్థులకు టోపీలు తయారు చేయించడం నేర్పించారు, ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహకురాలు పి. శాంతి విద్యార్థిని విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.
**-గుడివాడ,జూన్ 4 (వార్తాప్రభ) :**



**గురువారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బొప్పన నిఖిత్ చౌదరి, కరేటి యశ్వంత్ యాదవ్‌ల సహకారంతో తెలుగుదేశం నాయకులు పంచకర్ల మహేష్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఏలూరు రోడ్ లోని కర్ల వృద్ధాశ్రమం లోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దిమ్మిటి మోహన సాయి, దిమ్మిటి శ్రీహర్ష, జాజుల తాతారావు, కర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.**
-గుడివాడ,జూన్ 4 (వార్తాప్రభ) :

# డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు : కూటమి నేతలు







**గుడివాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** డబుల్ ఇంజన్ సర్కార్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని గుడివాడ కూటమి నాయకులు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా గుడివాడలో కూటమి పార్టీల శ్రేణులు గురువారం ఘనంగా విజయోత్సవాలు నిర్వహించాయి. ఏలూరు రోడ్డులోని టీడీపీ కార్యాలయం నుంచి పట్టణ ప్రధాన రహదారుల్లో కూటమి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. "కొడాలి దుష్టపాలన అంతం.. రామన్న రాజ్యానికి రెండేళ్లు", "గుడివాడ గడ్డ టీడీపీ అడ్డా", "జై చంద్రబాబు" అంటూ కార్యకర్తలు నినాదాలతో గుడివాడ రోడ్లలో హోరెత్తించారు. నెహ్రూ చౌక్ సెంటర్లో టపాసులు కాలుస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత అరాచక పరిపాలన అంతమై రామరాజ్యం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిందన్నారు. చంద్రబాబు సారథ్యంలో, పవన్ కళ్యాణ్, కేంద్రంలో మోదీ నాయకత్వంలోని బీజేపీ సంపూర్ణ మద్దతుతో కూటమి ప్రభుత్వం

> **గుడివాడలో ఘనంగా కూటమి విజయోత్సవాలు.. 'రామన్న రాజ్యానికి రెండేళ్లు' అంటూ నినాదాలు.. నెహ్రూ చౌక్‌లో టపాసులు, మిఠాయిలతో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల సంబరాలు.. కొడాలి దుష్టపాలన అంతం.. గుడివాడ గడ్డ టీడీపీ అడ్డా అంటూ హోరెత్తిన నినాదాలు..**

ముందుకు సాగుతోందన్నారు. గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రాబోయే రెండేళ్లలో గుడివాడ రూపురేఖలు మారి బ్రహ్మాండమైన పట్టణంగా తయారవుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ముందుగా మెయిన్ రోడ్డులో జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు, నెహ్రూ చౌక్ సెంటర్లో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు కూటమి నాయకులు నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ, రూరల్, నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబయ్య, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), కార్పొరేషన్ డైరెక్టర్లు గోకవరపు సునీల్, మజ్జాడ నాగరాజు, నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు లింగం ప్రసాద్, కొడాలి రామరాజు, యార్లగడ్డ సుధారాణి, షేక్ జానీ, లోయ విజయ్, ఉప్పల వెంకటేశ్వరరావు, చీకటి శేషగిరి, గుత్తా చంటి, అంగడాల వీర్రాజు, జోన్స్ దయానంద్, రామిదేని వేణుబాబు, సయ్యద్ జబీన్, గొర్ల శ్రీలక్ష్మి, మాదాల సునీత, కొల్లి రమ్య చౌదరి, సిరిపురపు తులసీ రాణి, కంచర్ల సుధాకర్, సింగాల రాధాకృష్ణ, అందుగుల యేసు పాదం, అంజిరెడ్డి, పెద్ది బోయిన రాజు, ప్రశాంతి, మల్లికా బేగం, వంగపండు ఆదినారాయణ, దేవాది నాగేశ్వరరావు, ఇమ్మానుయేలు, తిరుమలరెడ్డి, రసీదు బేగ్, నూర్, జయశ్రీ, లలిత, అట్లూరి స్వరూప్, మిక్కిలినేని రమేష్, వడ్డాది నాగరాజు, అబ్దుల్ సత్తార్, జనసేన దుర్గ, టిడిపి, జనసేన, బిజెపి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

# గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా వెన్నుపోటుకు రెండేళ్లు..

● హోరెత్తిన నిరసన కార్యక్రమం.. సూపర్ సిక్స్ హామీ మేనిఫెస్టోను ప్రతులను దగ్ధం చేసిన నాయకులు..





**గుడివాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ మండలం, మోటూరు గ్రామంలో 'వెన్నుపోటుకు రెండేళ్లు' పేరుతో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ముఖ్యంగా 'సూపర్ సిక్స్' పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ మేనిఫెస్టో ప్రతులను వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు బహిరంగంగా దగ్ధం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేశారని, అందుకే ఈ 'వెన్నుపోటుకు రెండేళ్లు' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇస్తామన్న డబ్బులు ఏమయ్యాయి,నిరుద్యోగ భృతి ఏమైంది అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు ఇచ్చిన దొంగ హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్ల శ్రీను నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు వెన్నుపోటుకు రెండేళ్లు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పించి, తమ నిరసనను వ్యక్తం చేశారు. గుడివాడ మెయిన్ రోడ్ లోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద శాంతియుతంగా వైఎస్సార్సీపీ శ్రేణులు ప్రభుత్వంపై నిరసన తెలుపుతూ వెన్నుపోటు కార్యక్రమం నిర్వహిస్తుండగా అదే సమయంలో టీడీపీ కార్యాలయం నుంచి కూటమి శ్రేణులు రెండు సంవత్సరాల పాలనపై భారీగా ర్యాలీగా అక్కడికి చేరుకున్న టీడీపీ వర్గీయులు, వైసీపీ నాయకులపైకి దూసుకెళ్ళారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని ప్రధాన సెంటర్లలో నాయకులు 'సూపర్ సిక్స్' మేనిఫెస్టో ప్రతులను బహిరంగంగా దహనం చేశారు. ప్రజలను మభ్యపెట్టేందుకు రూపొందించిన ఈ మేనిఫెస్టోను నమ్మే పరిస్థితి లేదని, ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచిందని నాయకులు నినాదాలు చేశారు.

# భూ సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకురండి... తాసిల్దార్ రామ్ నాయక్....



**కృత్తివెన్ను,జూన్ 4 (వార్తాప్రభ) :** భూమికి సంబంధించి సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకురండి అని కృత్తివెన్ను డిప్యూటీ తాసిల్దార్ రామ్ నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్ద చందాల సచివాలయం వద్ద గ్రామ సభను నిర్వహించారు. ఈ సభలో ఇటీవల జరిగిన భూముల రీ సర్వేలో మార్పులు చేర్పులపై అభ్యంతరాలపై రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. ముఖ్యంగా 22ఏ పరిధిలో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించి పట్టాదారు పాసు పుస్తకాలను అందజేయడం జరుగుతుందని తాసిల్దార్ రామ్ నాయక్ రైతులకు వివరించారు. ఈ సందర్భంగా పెద చందాల రైతులు తాసిల్దార్ రామ్ నాయక్ ను దృశ్యాలువాతో సత్కరించారు.

# రేపు విశాఖలో సీఎం చంద్రబాబు పర్యటన

● ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖలో సైకిల్ పై ప్రయాణించనున్న సీఎం

(మొదటిపేజీ తరువాయి)

రాజీవ్ రంజన్ సింగ్, జార్జ్ కురియన్, ఎస్పీ సింగ్ భగేల్ తదితరులు హాజరు కానున్నారు. ఆక్వా కల్చర్, మత్స్య రంగంలో స్టార్టప్ లు , సీఫుడ్ ఎక్స్ పోర్టు అసోసియేషన్లు, మెరైన్ ఆక్వా కల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు సంబంధించిన వివిధ భాగస్వాములు ఈ వర్క్ షాప్ కు హాజరు కానున్నారు. సమావేశంలో సముద్ర ఆహార ఎగుమతుల ప్రస్తుత పరిస్థితులు, వివిధ ప్రత్యామ్నాయ మార్కెట్లు, మెరైన్ ఫిషరీస్ లో అవకాశాలు, మత్స్యరంగ అభివృద్ధి తదితర అంశాలతో పాటు యూరోపియన్ యూనియన్ సహా ఇతర అంతర్జాతీయ మార్కెట్లకు ఆక్వా ఉత్పత్తులను ఎగుమతి చేసే అంశాలపై చర్చించనున్నారు. అలాగే ట్రేసబిలిటీ వ్యవస్థలను బలోపేతం చేయడం, ఆక్వా కల్చర్ లో సర్టిఫికేషన్ లాంటి స్థిరమైన విధానాలకు ప్రోత్సాహం కల్పించటం లాంటి అంశాలపై చర్చ జరుగనుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రాజెక్టు లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ద్వారా విలువ జోడించిన ఉత్పత్తులు, ఎంఎస్ఎంఈలకు మద్దతు కల్పించే అంశాన్ని కూడా ఈ వర్క్ షాప్ ద్వారా వివరించే అవకాశం ఉంది. డీప్ సీ సహా అండమాన్ నికోబార్, లక్ష ద్వీప్ లాంటి ప్రాంతాల్లో అధిక విలువ కలిగిన మెరైన్ ఉత్పత్తుల వినియోగం, సీవీడ్, ఆర్నమెంటల్ ఫిష్, మత్స్యాల పెంపకం లాంటి రంగాల అభివృద్ధి తదితర అంశాలపై ఈ వర్క్ షాప్ లో విస్తృతంగా చర్చించనున్నారు. పీఎంకేఎస్ఎస్‌వై (గ్రామీణ), కిసాన్ క్రెడిట్ కార్డ్ (ఖజజ) పథకాల లబ్ధిదారులకు ప్రోత్సాహకాలను అందించనున్నారు. అనంతరం విశాఖ ఎకనామిక్ రీజియన్ పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. సమీక్ష అనంతరం సాయంత్రం అమరావతికి తిరిగి ప్రయాణం అవుతారు.

# స్వర్ణ గ్రామం, వార్డు ఉద్యోగులకు సామర్థ్య నిర్మాణం

● ప్రతి గురువారం ప్రత్యేక మాడ్యూల్‌తో సెషన్లు ● రాష్ట్రంలో తొలిసారిగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వినూత్న చొరవ! ● ఒత్తిడి రహిత వాతావరణంలో విధుల నిర్వహణకు బాటలు






**విజయవాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** గ్రామాలు, వార్డులను ఆదర్శవంతమైన పరిపాలన సేవల కేంద్రాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల ఉద్యోగులకు ప్రతి గురువారం మధ్యాహ్నం గంటన్నరపాటు సామర్థ్య నిర్మాణ (కెపాసిటీ బిల్డింగ్) కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా మానవ వనరుల అభివృద్ధి (హెచ్ఆర్డీ) సెల్, ఆకర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో 40 మంది స్వర్ణగ్రామం-స్వర్ణ వార్డు సిబ్బందికి స్ట్రెస్ మేనేజ్‌మెంట్ పై తొలి వర్క్‌షాప్‌ను కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సేవల అందజేత, సమస్యల పరిష్కారం, డిజిటల్ సేవల నిర్వహణ, కార్యాలయ వ్యవహారాలు తదితర అంశాల్లో సిబ్బంది నైపుణ్యాలను మరింత మెరుగుపరిచేందుకు, ఒత్తిడిని అధిగమించి మంచి ఫలితాలు రాబట్టే ఉద్దేశంతో వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. శిక్షణల ద్వారా ఉద్యోగులు తమ విధులపై సమగ్ర అవగాహన పెంపొందించుకుని ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు లక్ష్యాల సాధనలో సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని, మారుతున్న సాంకేతికత, పరిపాలనా విధానాలకు అనుగుణంగా నిరంతరం నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఇందుకోసం వివిధ విభాగాల నిపుణులు శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొని సంబంధిత అంశాలపై మార్గనిర్దేశం చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సైకాలజిస్టులు జగదీష్, నవితశ్రీ పాల్గొని ఒత్తిడికి కారణాలు, భౌతిక లక్షణాలు, ఉద్వేగ లక్షణాలు, ప్రవర్తనలో వచ్చే మార్పు, పని ఒత్తిడికి కారణాలు, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ టెక్నిక్స్‌ను వివరించారు. కార్యక్రమంలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు జిల్లా అధికారి కేవీఎస్ఆర్ రవికుమార్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# భట్ట మోహనరావు హైమవతి జడ్పీ హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు భట్ట భాను ప్రకాష్ ప్రోత్సాహకాలు



**పెడన,జూన్ 4 (వార్తాప్రభ) :** ఈ సంవత్సరం మార్చి పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను గురువారం పాఠశాల నందు అభినందించి నగదు బహుమతులు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా మార్చి 2026 పదవ తరగతిలో 500 కంటే ఎక్కువ మార్కులు సాధించిన 11 విద్యార్థులకు భట్ట బాను ప్రకాష్ సతీమణి భట్ట జ్యోత్స్న భట్ట మోహనరావు సతీమణి భట్ట హైమవతి వారి కుమార్తెలు గుత్తి వెంకట ధన లక్ష్మి కాశిన శారద నగదు బహుమతులు విద్యార్థులకు ఉపయోగపడే సామాగ్రిని అందజేశారు. 590 మార్కులు సాధించిన పరసా చాందిని 6250 నగదు 579 మార్కులు సాధించిన మెండు రమ్యశ్రీ 5250 నగదు 567 మార్కులు సాధించిన వాసా గాయత్రి లక్ష్మి నాగ బిందు 5250 నగదు మరియు 550 మార్కులు పైగా సాధించిన ప్రతి విద్యార్థికి 3250 నగదు 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 2 వేలు నగదు చొప్పున మొత్తంగా 23వేలు నగదు గా ప్రతి విద్యార్థికి ఫైల్ పెన్ సెట్ బహుమతులుగా అందించారు.ఆలాగే పదవ తరగతి భోదించిన ఉపాధ్యాయులను అభినందించి కలంకారి వస్త్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్ ఆర్ ఐ వో మట్టా రాధాకృష్ణ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను ఉపాధ్యాయులను ప్రోత్సహించినందుకు భట్ట బాను ప్రకాష్ ని వారి తల్లి భట్ట హైమవతి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ చింతలపాటి నాగేశ్వరరావు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు



ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఎం లక్ష్మీనారాయణ రెడ్డి సహకారంతో ఏలూరు రోడ్డు డివిఎస్ కాంప్లెక్స్ నందు ఉచిత మజ్జిగ మరియు మినరల్ కూలింగ్ వాటర్ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంటా చంద్రశేఖర రావు సెక్రెటరీ ఎం లక్ష్మీనారాయణ రెడ్డి ట్రెజరర్ తాత భాస్కర్ ఎలక్ట్ గవర్నర్ ఎం సి హెచ్ నారాయణ రెడ్డి మాజీ ఏవిపి బొగ్గవరపు తిరపతయ్య మాజీ అధ్యక్షులు డివి సత్యనారాయణ మహంకాళి వీర శేఖర్ స్వీట్ కొట్టు రాజు డాక్టర్ లక్ష్మీనారాయణ కనకరాజు మిగతా వాకర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.
**-గుడివాడ,జూన్ 4 (వార్తాప్రభ) :**

